చెత్తకుప్పలపై దృష్టి సారించండి

- కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

చెత్తకుప్పలపై ఎప్పటికప్పుడు జీహెచ్ఎంసీ సిబ్బంది, అధికారులు దృష్టి సారించాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పర్యటించి రోడ్ల పైన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

హబ్సిగూడలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ 8 రవీందర్ నగర్ కాలనీలో సీడీపీ నిధులతో రూ.50 లక్షలతో రోడ్డు పనులను ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నగర్ కాలనీవాసులు, బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, సుమన్ రావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగా కార్మికులకు కనీస హక్కులు

- సీఐటీయూ నగర కార్యదర్శి ఎం వెంకటేష్
- సెంట్రల్ సిటీ కార్యాలయంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అనేక పోరాటాలు ఉద్యమాల ఫలితంగా కార్మికులకు కనీస హక్కులు లభించాయని సీఐటీయూ నగర కార్యదర్శి ఎం వెంకటేష్ అన్నారు. సీఐటీయూ 53 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయూ సెంట్రల్ సిటీ కార్యాలయంలో జెండావిష్కరణ, సభ మంగళవారం నిర్వహించారు. ముందుగా సీఐటీయూ నగర అధ్యక్షుడు జె.కుమారస్వామి సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో నగర కార్యదర్శి ఎం వెంకటేష్ మాట్లాడుతూ.. సీఐటీయూ 1970లో ఏర్పడినప్పటి నుంచి కార్మికుల ఐక్యత, కార్మికుల హక్కులే లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ కార్యక్రమాన్ని సీఐటీయూ మాత్రమే తీసుకొచ్చిందని చెప్పారు. కేవలం కార్మిక పోరాటాలే కాదు, అనేక సంఘీభావ ఉద్యమాలు ప్రజా సమస్యలపై పోరాటాలు విపత్తులు ఏర్పడినప్పుడు సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అన్నారు. నేడు దేశంలో కార్మికులకు నష్టం చేసే విధానాలతో బీజేపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తున్నదని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలు చేసి కేవలం ఎనిమిది గంటలకే వేతనాలు ఇచ్చే పద్ధతిలో యాజమాన్యాలకు ఊడిగం చేసే విధంగా ఇవాళ కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఇదే విధానాలను కొనసాగిస్తామనే ధోరణితో ఉంటే సీఐటీయూ తీసుకునే రాజకీయ పిలుపులు సైతం కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నగర కోశాధికారి ఆర్. వాణి వందన సమర్పణ చేయగా సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సెంట్రల్ సిటీ కమిటీ ఉపాధ్యక్షులు వి. కామేష్ బాబు, నగర సహాయ కార్యదర్శి శ్యామలీల, మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు రేణుక నగర కమిటీ సభ్యులు జహంగీర్ బాబు శారద తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద రాజకీయాలపై ఐక్యతతో పోరాడాలి : టీ.మహేందర్.

ఓయూ : ఓయూలో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ సీఐటీయూ జెండాని ఎగరవేసి అనంతరం మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమంలో కార్మిక వర్గం అగ్ర భావన నిలబడి శక్తి వంచన లేకుండా పాల్గొన్నదని అన్నారు. దేశానికి స్వాతంత్రం వస్తే కార్మిక వర్గానికి పేద ప్రజానీకానికి అనేక రకాల అవకాశాలు సమానత్వం స్వేచ్ఛ ఆత్మగౌరవం వస్తుందనే ఆలోచనతో అనేకమంది ఆ పోరాటంలో పాల్గొని వారి ప్రాణా లను కూడా లెక్కచేయకుండా ముందుండి కొట్లాడారని అన్నారు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చలేదని అన్నారు. అనం తరం ఏర్పడిన సీఐటీయూ అత్యంత శక్తివంతమైన సంఘంగా నేడు నిర్మాణం అయిందని అన్నారు. ఓయూ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సీతారాం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, అనసూయ, సహాయ కార్యదర్శులు మోహన్ ,లక్ష్మమ్మ, నాగరాణి, శ్యామల, నాయకులు, సుధాకర్, నెహ్రూ, మక్సూద్, అలి.నాగేష్, పాల్గొన్నారు.



పక్షులను స్వేచ్ఛగా ఎగరనివ్వాలి..

- పంజరంలో బంధించకూడదు
- పెటా ఇండియా ప్రచార సమన్వయకర్త అదర్వ దేశముఖ్

నవతెలంగాణ-అడిక్‌మెట్

పక్షులను స్వేచ్ఛగా ఎగరనివ్వాలి.. పంజరంలో బంధించకూడదు అని పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్మెంట్ ఆఫ్ యానిమల్స్ (పెటా) ఇండియా ప్రచార సమన్వయకర్త అదర్వ దేశముఖ్ అన్నారు. మంగళవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద పక్షులను పంజరంలో బంధించడం.. వాటి ఎగిరే స్వేచ్ఛను నిరాకరించడం, క్రూరత్వం అవుతుందనీ ప్రజలకు వివరిస్తూ పక్షులు పంజరానికి చెందినవి కాదు... వాటిని స్వేచ్ఛగా ఎగరనివ్వండి. అనే ప్రకటన గల బోర్డును పట్టు కుని సందేశం అందించారు.అనంతరం అదర్వ దేశముఖ్ మాట్లాడుతూ పక్షులు వాటి రెక్కల పై నుండి వీచే గాలిని అనుభూతి చెందాలని, పంజరాలలో కొట్టుమిట్టాడుతూ ఉంచకూడదు అని తెలిపారు. ప్రకతిలో, పక్షులు ఇసుక స్నానం, దాగుడు మూతలు ఆడడం, నత్యం చేయడం, వాటి సహచరులతో కలిసి గూళ్లు నిర్మించుకోవడం, తమ పిల్లలను పోషించడం వంటి సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకుంటాయన్నారు. కాని వాటిని పంజరంలో బంధించినప్పుడు, ఈ శక్తివంతమైన జంతువులు నిరుత్సాహానికి లోనై కశించిపోతాయని ఆవేదన వ్యక్తంచేశారు. అవి తరచూ తమను తాము అత్యంత వికతంగా మారినట్లు ఊహించుకుంటాయని తెలిపారు. మానవులకు నడకలాగే పక్షులకు ఎగరడం సహజం అన్నారు. ప్రకతి నుంచి పొందిన పక్షులు చిన్న పెట్టెల్లో ప్యాక్ చేయబడి పంజరాల్లో పెట్టి విక్రయించేందుకు రవాణా చేయబ డుతున్నాయన్నారు. భారతదేశంలో దేశీయ జాతులకు చెందిన పక్షులను పట్టుకో వడం వాటితో వ్యాపారం చేయుటను హింస నివారణ చట్టం, 1960 ప్రభుత్వం నిషేధించిందని చెప్పారు. జంతు వులను వాటి సహేతుక కదలికలు సాధ్యప డని పంజరాలు కంటైనర్‌లలో ఉంచడం చట్టవిరుద్ధం అని సూచిస్తుందన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని స్వామి దాయానందు స్కూల్ గల్లీలో రూ.6.50 లక్షలతో నిర్మించనున్న వాటర్ వర్క్స్ పైప్ లైన్ పనులను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని వాటర్ పొల్యూషన్ ఉన్న ప్రధానమైన హాట్ స్పాట్ లు గుర్తించి వాటన్నింటినీ నూతన పైపులైన్ ద్వారా మంచినీటి కాలుష్యాన్ని నివారిస్తున్నామని, మంచినీటిలో లో ప్రెషర్ ఉన్న ప్రాంతాలన్నింటినీ నూతన పైపులైన్ వేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్,చుక్క జగన్, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, పులిజాల గేల్వా య్య, శివ,కంచె మహేష్, నవీన్ యాదవ్, అప్రజ్ పటేల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మానుకోవాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మానుకొని పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టకపోతే ఉద్యమాన్ని ఉధతం చేసే దేశవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కష్ణయ్య హెచ్చరించారు. మంగళవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశంలో కర్నాటక బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్, ఇన్‌చార్జిగా అవినాష్, దక్షిణాది రాష్ట్రాల బీసీ యువజన సంఘం కన్వీనర్‌గా శంకర్ ను నియమించి నియామక పత్రాన్ని కష్ణయ్య అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బీసీలు పార్టీలకతీతంగా బలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు. 75 సంవత్సరాలుగా దేశంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మానుకొని పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలో చేపట్టబోయే జనగణనలో బీసీ కులగణను చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలోని అన్ని కులాలకు లక్ష రూపాయలు కాకుండా రూ. పది లక్షల ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని కోరారు. గురుకుల పాఠశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలా వెంకటేష్, సుధాకర్, జీలపల్లి అంజి, భూపేసాగర్, నందగోపాల్, వేముల రామకృష్ణ, నాని తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ రేసులో సాల్మాన్ రాజు..!



నవతెలంగాణ-అంబర్‌పేట

గవర్నర్ కోటలో త్వరలో ఖాళీ కానున్న 2 ఎమ్మెల్సీల రేసులో నగరానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, మాజీ మైనార్టీ కమిషన్ ఛైర్మెన్ ఎం. సాల్మాన్ రాజు ఉన్నట్టు సమా చారం. సల్మాన్ రాజు ప్రముఖ విద్యావేత్త. సెయింట్ హన్స్ ఎడ్యూకేషన్ గ్రూప్ ఛైర్మెన్, ఆల్ ఇండియా జాయిం ట్ క్రిస్టియన్ లో కీలకమైన సభ్యులు. గతంలో టీడీపీలో ఆయన చాలా సంవత్సరాలు కొనసాగి ఎన్టీఆర్ ఆశీస్సులతో ఉమ్మడి రాష్ట్రంలో మైనార్టీ కమిషన్ సభ్యులుగా ఉన్నారు. అనంతరం ఆ పార్టీలో తిరుగుబాటు జరిగినప్పుడు హరికృష్ణ కు అండగా ఉంటూ అన్న టీడీపీ అభ్యర్థిగా సీపీఐ(ఎం), బీఎస్పీ వామపక్షాల కూటమి మద్దతుతో సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేశారు. అయితే ఆయన అప్పుడు ఓడిపోయారు. తదినంతరం రాజకీయాల పరిణామాల్లో సల్మాన్ రాజ్ కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చేరి 2004, 2009 పార్లమెంటు ఎన్నికల్లో అంజన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయి మైనార్టీ, పేద క్రిస్టియన్ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో క్రిస్టియన్ సామాజిక వర్గం సభ్యులైన ఆయనకు మైనార్టీ క్రిస్టియన్ కోటా కింద ఎమ్మెల్సీ పదవి వస్తుందని ఆయన అనుచరులు ఎదురు చూస్తున్నారు.



గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ట్యాంక్ బండ్ ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడు (35) మృతి చెంది పడి ఉన్నాడు. అటువైపుగా వెళ్తున్న స్థానికులు గమనించి గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించి మృతుడి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు. నవతెలంగాణ-అడిక్‌మెట్

స్వయం సహాయక గ్రూపుల విధానాన్ని రద్దు చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

20 ఏండ్లుగా జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న అర్బన్ మలేరియా స్ర్కీన్ కార్మికులందరినీ భేషరతుగా క్రమబద్ధీకరించాలనీ, కార్మిక హక్కుల్ని హరించడానికి ఏర్పాటు చేయబోతున్న స్వయం సహాయక గ్రూపుల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ అండ్ నటఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి తలమానికంగా ఉన్న జీహెచ్ఎంసీలో ఏండ్లుగా నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్న ఎంటమాలజీ విభాగం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, వారికి సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థ అధికారులు కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ కార్మిక చట్టాలు కార్మికులకు అందుబాటులో లేకుండా చేసేందుకు స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పాటు చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారనీ, అధికారులకు చిత్తశుద్ధి ఉంటే వారికి ప్రభుత్వమే డైరెక్టుగా జీతాలను చెల్లించాలన్నారు. జీహెచ్ఎంసీ అధికారులే పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నప్పుడు అదనంగా స్వయం సహాయక గ్రూపులతో అవసరం ఏముందన్నారు. జీహెచ్ఎంసీ అధికారులే కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్తున్నప్పటికీ జీహెచ్ఎంసీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించటం, వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించడం, చేయకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కమిషనర్ డాక్టర్ ప్రియాంకకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తెలియజేసిన అంశాలపై సమీక్షించి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి కిషన్, నాయకులు నరేందర్ రెడ్డి, జె.కొండలు, ఎ.నర్సయ్య, రసూల్ బాషా, యాదగిరి, షౌకత్ శ్రీనివాస్, భూమేష్, రాజశేఖర్, సత్యనారాయణ, నాగార్జునరెడ్డి, కళ్యాణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ బాపూనగర్ రాజరాజేశ్వరి దేవాలయం పక్కన లైన్‌లో రూ. 10 లక్షల వ్యయంతో ఎస్ ఎస్ ఫ్లోరింగ్ పనులను స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలను త్వరగా పరిష్కరిస్తున్నా మన్నారు. బాపునగర్ బస్తీలో షాబాద్ బండల ఫ్లోరింగ్ శిధిలావస్థకు చేరడంతో వెంటనే నిధులు కేటాయించి నూతన ఫ్లోరింగ్ బండలను ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ ఫ్లోరింగ్ పనులను నాణ్యతతో నిర్మించి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ముఠా నరేష్, కార్యదర్శి పోతుల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, లక్ష్మీ గణపతి దేవస్థానం ఛైర్మెన్ ముచ్చ కుర్తి ప్రభాకర్, పున్న సత్యనారాయణ రాజ్ కుమార్, వెంకటేష్, పరశురాం, గడ్డమీద శ్రీనివాస్, బీజేపీ యువ నాయకులు వినయ్ కుమార్,దామోదర్, శ్రీకాంత్, ఆనంద్ రావు, సురేందర్, రాజేందర్, సాయికుమార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

యాదా శ్రీకాంత్‌కు ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలోని ప్రొ. డాక్టర్ కమతం శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆదర్శ పాఠశాల వంచనగిరి వరంగల్ జిల్లా అధ్యాపకుడు యాదా శ్రీకాంత్ "పెర్ఫార్మన్స్ ఎవాల్యుయేషన్ అఫ్ మైక్రో ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ ఇండియా ఏ కంపారేటివ్ స్టడీ" లో పరిశోధన పత్రంను (పీహెచ్డీ) సమర్పిం చినందుకు ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం శ్రీకాంత్‌కు డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదా మాట్లాడుతూ ప్రొ. కమతం శ్రీనివాస్ రీసెర్చ్ గైడ్ సలహాల, సూచనల మేరకు పరిశోధన సాగించినట్టు తెలిపారు. తనకు డాక్టరేట్ లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రొ. కమతం శ్రీనివాస్‌కు, యూనివర్సిటీ కామర్స్ విభాగం అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. తన పీహెచ్డీ సమాజ శ్రేయస్సు కోసం తోడ్పాటు పడుతుందన్నారు. శ్రీకాంత్ ను అధ్యాపకులు, విద్యార్థులు, మిత్రులు, స్వగ్రామ స్థానికులు అభినందించారు.

పార్ట్ టైమ్ టీచర్స్‌ను అప్‌గ్రేడ్ చేయాలి

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఓయూ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ సమావేశం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓయూ పార్ట్ టైం టీచర్స్ సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణ పైన చర్చించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కాంట్రాక్టు జేఎల్, డీఎల్‌ను రెగ్యులరైజ్ చేయడము అభినందనీయ మన్నారు. ఓయూలో ఆరునెలల వేతనాలు, అర్ధాకలి బతుకులతో జీవితాన్ని గడుపుతున్నటువంటి పార్ట్ టైం టీచర్ సమస్యలను పరిష్కరించాలని, పార్ట్ టైం టీచర్లను అసిస్టెంట్ ప్రొఫెసర్(సి) గా అప్‌గ్రేడ్ చేసి రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రెసిడెంట్ సోమేశ్వర్, డా. జానకి రెడ్డి, డా. నాగేశ్వర్, డా. యుగేందర్, డాక్టర్ వేణుగోపాల్, డా. వరలక్ష్మి డా. నాగమణి, ఆర్ రజిత, ఎన్ కావేరి, డాక్టర్ చంద్రయ్య డా. అశోక్ పాల్గొన్నారు.

జూన్ 5న చలో ప్రగతి భవన్

- నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు



నవతెలంగాణ - బంజారాహిల్స్

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ జూన్ 5న చలో ప్రగతి భవన్‌కు నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) పంజాగుట్ట నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు ఎం వెంకటేష్ నిమ్స్ ఆస్పత్రి సీఐటీయూ సభ్యులు,కార్మికులు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో నిమ్స్ యాజమాన్యం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిమ్స్ ప్రధాన ద్వారం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నిన్నటికి 36 రోజులు గడిచిన సందర్భంగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మొండివైఖరికి నిరసనగా జూన్ 5వ తేదీన చలో ప్రగతి భవన్‌కు తీర్మానించామని తెలిపారు.

ఏప్రిల్ 17వ తేదీ నుండి కార్మికులు వివిధ రకాల పద్ధతుల్లో నిరసనలు, ఏప్రిల్ 25వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా నిమ్స్ యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తపరిచారు. నిమ్స్ యాజమాన్యం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. గత సంవత్సరంన్నర క్రితం నిమ్స్ కార్మికులకు రూ. 2100/- వేతనం పెంచుతామని, 2019 ఏప్రిల్ నుంచి వీడీఏ పాయింట్లు అమలు చేస్తామని, రిటైర్మెంట్ అయిన కార్మికులకు నిమ్స్ హాస్పటల్‌లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పిస్తామని జనరల్ బాడీ సాక్షిగా అధికారులు చేసిన వాగ్దానం అమలు చేయకపోవడం కార్మికులకు ద్రోహం చేయడమేనని కాక మరేమవుతుందన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ 26,000/- ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగించాలని పిలుపు ఇచ్చారు. సీఎం కేసీఆర్ జూన్ 14న నిమ్స్ హాస్పటల్‌కు వస్తున్న నేపథ్యంలో కార్మికుల అందరితో కలిసి నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రం ఇస్తామని తెలియజేశారు. నిమ్స్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఈ. నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మరో చరిత్ర సృష్టించాలి'

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మరో చరిత్ర సృష్టించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఎమ్మెల్యే బాగ్ అంబర్‌పేట శివం రోడ్డులోని ధృవ హోటల్‌లో కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల నిర్వహణ, చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించి, పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, నేడు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని మరోసారి చరిత్ర సృష్టించాలని కోరారు. బంగారు తెలంగాణ సాధనలో ముందున్న కేసీఆర్‌కు తోడుగా నిలిచి, బీఆర్ఎస్ ద్వారా బంగారు భారతదేశం నిర్మాణానికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనీ, ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు ఇ.విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం విధానాలతో సంక్షోభంలో పారిశ్రామిక రంగం

- సీఐటీయు ఆవిర్భావ వేడుకలో సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్



నవతెలంగాణ - ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షోభంలో కోరుకుపోయిందనీ సీఐటీయు సౌత్ జిల్లా కార్యదర్శి ఎం శ్రావణ్ కుమార్ అన్నారు. సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా సీఐటీయు ఆధ్వర్యంలో సీఐటీయు ఆలం కొందు మీర్ కేంద్రంలో ఆయన జిల్లా కమిటీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. కేక్ కటింగ్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ కార్పోరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షోభంలో పడిందని, అభివృద్ధి కుంటుపడిందన్నారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజల, కార్మికుల శ్రమ దోపిడీ పెరిగిందన్నారు. పెట్టుబడిదారుల లాభాలు మోడీ పాలనలో గణనీయంగా పెరిగాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో కొనసాగుతున్నదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తుల స్వార్థపూరిత రాజకీయాలతో మత విద్వేషాలు మరింత రగిలేలా వ్యవహరిస్తున్నారన్నారు. దేశ ప్రతిష్టకు భంగం కలగడం లాంటిది చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి పోరాడాలని పిలుపునిచ్చారు. సీఐటీయు జిల్లా అధ్యక్షురాలు ఎం. మీనా, ఎం బాలు నాయక్, అబ్దుల్ సత్తార్, మహేష్ దుర్గే, గులాబ్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కామర్స్ వ్యాపారం పేరుతో కుచ్చుటోపీ

- మోటివేషన్ క్లాస్‌ల పేరుతో కోట్ల సంపాదన
- నెలకు రూ.20వేల నుంచి 60 వేల లాభాలంటూ ప్రచారం
- ముగ్గురు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలొస్తాయని అమాయకులను నమ్మించి లక్షలు వసూళ్లు చేస్తున్న ముగ్గురు నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లాకు చెందిన జీ.రాజేష్, హిమాయత్‌నగర్‌కు చెందిన మనీష్ కుమార్, మలక్‌పేట్‌కు చెందిన సయ్యద్ అజ్మల్ మెహదీ సజ్జద్ ఒక ముఠాగా ఏర్పాడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలని మరికొంత మందితో కలిసి సికింద్రాబాద్‌లోని సప్వలోక్ కాంప్లెక్స్‌లో 'వీ-ఎంపైర్' పేరుతో మల్టీలెవల్ మార్కెటింగ్‌ను స్థాపించారు. తమ కంపెనీలో తక్కువ పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని, సులువుగా లక్షలు సంపాదించవచ్చని ప్రచారం చేశారు. అమాయకులను, నిరుద్యోగులను టార్గెట్ చేస్తున్న నిందితులు వారితోపాటు వారి స్నేహితులకు మోటివేషన్ క్లాస్‌ల పేరుతో గాలం వేస్తున్నారు. ఒకొక్కరి నుంచి రూ.50వేల నుంచి రూ.1.5లక్షల వరకు పెట్టుబడి పెట్టిస్తున్నారు. అందుకు నెలకు రూ.20వేల నుంచి రూ.60వేలు సంపాదించవచ్చని నమ్మిస్తున్నారు. 150 బాధితుల నుంచి దాదాపు రూ.3కోట్ల వరకు వసూళ్లు చేసినట్టు విచారణలో తేలిందని సీపీ తెలిపారు. 35 బ్యాంక్ అకౌంట్లలో దాదాపు రూ.54కోట్లు ఫ్రీజ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పీ.శబరీష్ అదనపు డీసీపీ ఎస్.మహేందర్, ఏసీపీ ఎన్.అశోక్‌కుమార్,ఎస్ఐ వీ.నరేందర్, హెడ్‌కానిస్టేబుళు యూ.శ్రీనివాసులు, ఎస్.వీ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కస్టమర్లను ఆకర్షించేందుకు పాములు, తొండలు

- ఆరుగురిని అరెస్టు చేసిన వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వీకెండ్‌లో పబ్‌కు వచ్చే కస్టమర్లను, ముఖ్యంగా యూత్‌ను ఆకర్షించేందుకు పాములు, తొండలు, బెంగాళ్ క్యాట్‌ను ఏర్పాటు చేసిన ఆరుగురు నిందితులను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి బెంగాళ్ క్యాట్, తొండలు, పాములు, తొండలు, కుక్కల వంటి జంతువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం డీసీపీ రాధాకిషన్‌రావు తెలిపిన వివరాల మేరకు జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 36లో క్సోరా నైట్ క్లబ్, పబ్‌లో విదేశీ వన్యప్రాణులను ఏర్పాటు చేశారు. 28న 'వైల్డ్ నైట్' పేరుతో ఈవెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈవెంట్‌కు వచ్చి వారిలో కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పబ్‌పై వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వెంట్ ఆర్గనైజర్ వినయ్ రెడ్డితోపాటు మేనేజర్ వరహాల నాయుడు, వన్యప్రాణులను విక్రయించే తరుణ్, యాసీర్, కార్తీక్‌లను అరెస్టు చేశారు. పరారీలోవున్న పృథ్వీ కోసం గాలిస్తున్నామని డీసీపీ తెలిపారు.

సోలార్ బ్లింకర్స్‌ను ప్రారంభించిన ఏసీపీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44 పై ఐటీఐ యూటర్న్ వద్ద ట్రాఫిక్ సీఐ నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ బ్లింకర్స్‌ను మంగళవారం ఏసీపీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు నందా రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సద్ది సురేష్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బలరాం రెడ్డి, కౌన్సిలర్ జాకట దేవ పాల్గొన్నారు.

శాశ్వత ప్రాతిపదికన పనులు పూర్తి చేయండి

- కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



శాశ్వత ప్రతిపాదికన పనులను ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని పటేల్ నగర్‌లో వాటర్ వర్క్స్ సివరేజి అధికారులు సిబ్బందితో కలిసి బస్తీలలో పర్యటించి మాట్లాడారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సివరేజి సిబ్బంది డ్రయినేజీ మ్యాన్‌హోళ్లలో మట్టిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లవంగు నాగరాజు, సంతోష్ చారి, వాటర్ వర్క్స్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సివరేజి ఇన్‌చార్జ్ నరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎన్నికలప్పుడే ప్రజల ముందుకొచ్చే నేతలకు బుద్ధి చెప్పాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎన్నికలప్పుడే ప్రజల ముందుకొచ్చే విపక్ష నేతలకు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని సురేందర్ రెడ్డి గార్డెన్‌లో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మంగళ వారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా గులాబీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష అని , బీఆర్ఎస్ పార్టీ కష్టపడిన ప్రతీ కార్యకర్తను తప్పక గుర్తిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. కరోనా కష్టసమయంలో... భారీ వరదల సమయంలో ప్రజల ముందుకు రాని విపక్ష నాయకులంతా ఎన్నికలవేళ మాయ మాటలు చెప్పి మభ్య పెట్టేందుకు వస్తున్నారని వారికి రాబోయే రోజులలో సరైన బుద్ధి చెప్పేలా కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు. గత పాలకుల హయాంలో నోచుకోని అనేక అభివద్ధి , సంక్షేమాలన్నీ గడిచిన ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఇంత చేస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విపక్షాలు అనేక అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలకు మన పథకాలు, కార్యక్ర మాలను విస్తతంగా తెలియజేసి కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలో రాబోయే రోజులలో గులాబీ జెండా మూడోసారి ఎగిరేల బీఆర్ఎస్ శ్రేణులు సమిష్టి కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కిషన్ రావు, సూర్యప్రభ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కిషోర్ చారి, నార్ల కంటి బాలయ్య, సురేందర్ రెడ్డి, అరుణ, చిలుక సతీష్, జయంచారి, సిద్దయ్య , మధుకర్ రెడ్డి , వెంకటేష్ , అజయ్ , నజీర్ , సత్యవతి , జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం అందజేత

జగద్గిరిగుట్ట : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రామ్ రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న సుహార్ అనే వ్యక్తి రేకుల ఇంటిపై ఉన్న వాటర్ ట్యాంక్ సోమవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు కూలడంతో అతని భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. నిరుపేదలు కావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మంగళవారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. మానవతాదకృథంతో స్పందించి తక్షణమే రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ప్రభుత్వం ద్వారా సాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ జయరాం, మాజీ కౌన్సిలర్ సాగర్ రావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, కాలనీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ సతీష్ గట్టోజీ, వార్డు మెంబర్ అబ్దుల్ ఖాదర్, నాయకులు జల్దా లక్ష్మీనాథ్, కుంద శ్రీను, రషీద్, అన్సర్, రామకష్ణ, మోహన్ రెడ్డి, రామిరెడ్డి, రాజిరెడ్డి, యాదగిరి, అన్వర్, బాల్ రాజ్, సాధక్, హఫీజ్ తదితరులు ఉన్నారు.



వికలాంగులకు అండగా ఉంటా

- కార్పొరేటర్ కొలుకుల జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్‌లోని వికలాంగులకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఎన్‌పీఆర్‌డీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జంగిటి మల్లేష్ తాను స్వయంగా గీసిన కార్పొరేటర్ జగన్ చిత్రపటాన్ని మంగళవారం కమిటీ సభ్యులు డి.ఆదర్శ్ ,ఎం.రాజు, కే.బాల నర్సయ్య, టి .అంజు రాణి లు కార్పొరేటర్ జగన్‌ను మగ్దుమ్ నగర్‌లోని వారి కార్యాలయ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ ప్రాంతంలో వికలాంగుల కోసం కమిటీ హాల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన మాటను ఆయనకు గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేకానంద్ ,ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ శంబీపూర్ రాజు దృష్టికి తీసుకువెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని తెలిపారు. తన చిత్రపటాన్ని గీసినందుకు వికలాంగుల కమిటీ సభ్యులకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

వరద ముంపు సమస్యకు నివారణ చర్యలు



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకల్ వాడలో నాలా రిటర్నింగ్ వాల్ పనులను మంగళ వారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. గతంలో ఏ ప్రభుత్వం ఎప్పుడూ నాలా పనుల గురించి పటించు కోక పోవడం వల్ల వర్ష కాలంలో నాలాలోని వరద నీరు సమీప బస్తీలోని ఇండ్లలోకి ప్రవహించడంతో కాలనీ, బస్తీ లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, వరద ముంపు సమస్యను జింకాలవాడ లోని ప్రజలు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే ఎమ్మెల్యే స్పెషల్ బడ్జెట్ నిధులను జింకల్ వాడకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం కేటాయించినట్లు సతీశ్ గౌడ్ తెలిపారు. డీఈ శ్రీదేవి, ఏఈ పవన్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ నాలా రిటర్నింగ్ వాల్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లా డుతూ దాదాపు 80 శాతం పనులు పూర్తి చేశామని, మిగి లిన 20 శాతం పనులను కూడా అతి త్వరలో ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.

మండల పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీపీ



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జీవవైవిధ్యం బోర్డు సభ్యులు రఘు మాట్లాడారు.. సమావేశం వేదికగా గ్రామ పంచాయతీ కార్యదర్శులను జీవ వైవిధ్యం అంటే ఏంటో చెప్పాలని కోరాగా అదేంటో తెలియనట్టు కొందరు కార్యదర్శులు తెల్ల మొహం వేశారు. సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో సమస్యలు,అంశాలపై దృష్టి పెట్టకుండా కొందరు కార్యదర్శులు వారి వారి సెల్ ఫోన్లలో బిజీగా ఉండడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమావేశ కార్యక్రమంలో జీవవైవిద్యంపై పనిచేయాలని అధికారులు,ప్రజా ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు.మండల స్థాయి సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11గంటలకు ప్రారంభమవ్వగా కొందరు అధికారులు ప్రజా ప్రతినిధులు సమయానికి విచ్చేశారు.మరి కొందరు అధికారులు,ప్రజా ప్రతినిధులు మాత్రం సమావేశం ముగిసేంత వరకు హాజరవుతూనే ఉన్నారు.ఇటీవల ముగిసిన విద్యా సంవత్సరంలో వెలువడిన ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే పిల్లలకు 100 శాతం ఉత్తీర్ణత ఎందుకు రాలేదని దానికి గల కారణాలెంటని ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి మండల విద్యాధికారి వసంత కుమారుని సమావేశ సాక్షిగా ప్రశ్నించారు. విద్యార్థులు అధిక మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు బోధనలు జరిపేలా చూడాలని ఎంపీపీ వారిని కోరారు.ఆర్ అండ్ బీ ఎఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో ఒక్కసారిగా లింగాపూర్ గ్రామ సర్పంచ్ బైరి లక్ష్మి తమ గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు మొదలుపెట్టి ఎందుకు కొనసాగించడం లేదని ప్రశ్నించారు.గ్రామానికి సంబంధించిన అధికారిక కార్యకలాపాలన్ని ఎక్కడ జరపాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి 15 రోజుల్లోపు సమస్యకు పరిష్కారం చూపుతామని అధికారులతో చర్చించి గ్రామపంచాయతీ నిర్మాణ పనులు ప్రారంభించేలా చూస్తామని తెలిపారు..ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల గాను శ్రీరంగవరం సర్పంచ్ విజయా నందారెడ్డి,ఎల్లంపేట సర్పంచ్ మేకల వెన్నెల,లింగాపూర్ సర్పంచ్ బైరి లక్ష్మిసంజీవ,నూతన్ కల్ సర్పంచ్ చినోళ్ల కవితజీవన్,డబిల్ పూర్ సర్పంచ్ వీర్లపల్లి గీత భాగ్యరెడ్డి,సైదొనిగడ్డ సర్పంచ్ సుజాత కిషన్ నాయక్ లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి,తహసిల్దార్ సరిత,వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్,జిల్లా కోఆప్షన్ సభ్యుడు గౌస్, మండల కో ఆప్షన్ సభ్యురాలు రుక్సానా యనిష్ పాషా, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

హెచ్ఏఎల్ జనరల్ మేనేజర్ పదవీ విరమణ



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ ప్రభుత్వ రంగ సంస్థ (హెచ్ఏఎల్) జనరల్ మేనేజర్ అరుణ్ జనార్ధన్ సర్కాటే మంగళవారం పదవీ విరమణ చేశారు. హెచ్ఏఎల్ క్యాంపస్ సౌత్ గేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో హెచ్ఏఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కర్య నాగరాజు ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్‌ను శాలువాతో సన్మానించి పూలమాలతో పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి అంబేడ్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. జనరల్ మేనేజర్ మాట్లాతూ హెచ్ఏఎల్ హైదరా బాద్ డివిజన్ కార్మికులు, ఇతర విభాగాల అధికారుల సహకారంతో 2022-23 ఫైనాన్సియల్ ఇయర్ కు గాను హైదరాబాద్ డివిజన్ కార్మికుల విలువైన శ్రమతో రూ. 3,500 ల టర్న్ ఓవర్ సాధించడం పట్ల గర్వపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్షులు ఖాజా బషీరుద్దీన్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, మహ్మద్ సిబ్గతుల్లాహ్, పరిశ్రమ అధికారులు, వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు పనులు పూర్తి చేయాలి

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మబస్తీ నుంచి చంద్రమ్మ కాలనీ వరకు రూ. 12.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు ,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, ఏడుపాయల శ్రీను, ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొండపై శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు (కళ్యాణోత్సవం) మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా, గౌరవ చైర్మెన్ కాచం కైలాసం గుప్తా, వైస్ చైర్మెన్ నేతి శంకర్ గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి లక్ష్మణరావు గుప్తా, ఉపాధ్యక్షులు శర్విరాల కష్ణమూర్తి గుప్తా, లక్ష్మీనరసయ్య గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి స్వామి గుప్తా, యాద నరేంద్ర గుప్తా, కోశాధికారి మహంకాళి సురేష్ గుప్తా, పీ .నరసింహ గుప్తా, ఉపేందర్ గుప్తా, జగదీష్ గుప్తా, డివిజన్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశువులకు వచ్చే తీవ్రమైన పల్మనరీ హైపర్ టెన్షన్..

- డాక్టర్ సచిన్ షా



నవతెలంగాణ-బంజారాహిల్స్

రిఫ్రాక్టరీ హైపోక్సియా ,రిఫ్రాక్టరీ సిస్టమిక్ హైపోటెన్షన్ తో పాటు తీవ్రమైన నిరంతర పల్మనరీ హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్న నవజాత శిశువులలో వాసోప్రెసిన్ ను రెస్క్యూ థెరపీగా ఉపయోగిం చడంతో చికిత్సకు అనుకూ లంగా స్పందిస్తున్నారని డాక్టర్ సచిన్ షా పేర్కొన్నారు. ఒక పరిశీలనాత్మక అధ్యయనం ప్రకారం ఈ థెరపీ కోసం నమోదు చేసుకున్న 31 నవజాత శిశువులలో 29మంది చికిత్సకు అనుకూలంగా స్పందిం చటమే కాక వారికి మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. పెర్సిస్టెంట్ పల్మనరీ హైపర్ టెన్షన్ అనేది అరుదైన , ప్రాణాంతక పరిస్థితి, ఇది దాదాపు 500 మందిలో ఒకరు అప్పుడే జన్మించిన వారికి వస్తుందని, దీని వలన శిశువులకు తక్కువ ఆక్సిజన్ స్థాయి లు అందటం , పుట్టిన తర్వాత ఊపిరితిత్తులలోని రక్తనా ళాలు వ్యాకోచిం చడంలో విఫలమవడం వల్ల పల్మనరి ఆర్టెరీస్‌లలో అధిక పీడనం కలిగి ఉంటుందన్నారు. నియోనాటల్ అండ్ పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ సచిన్ షా తాజాగా మాట్లాడుతూ తాము ఈ అధ్యయనాన్ని నిర్వహించి ఇంత మంచి ఫలితాలను సాధించినందుకు గర్విస్తున్నామని, ఇతర చికిత్సలకు స్పందించనప్పుడు పీపీ హెచ్ఎన్ చికిత్సకు వాసోప్రెసిన్ సమర్థవంతమైన పరిష్కారం అన్నారు. చికిత్స గురించి తమ పరిశోధనలు క్లినికల్ ప్రాక్టీస్ ను తెలియజేయడంలో సహాయపడుతాయని తీవ్రమైన పీపీహెచ్ఎన్ ఉన్న నవజాత శిశువులలో రెస్క్యూ థెరపీగా వాసో ప్రెసిన్ ను ఉపయోగించడంలో భవిష్యత్తు పరిశోధనలకు మార్గనిర్దేశం చేయవచ్చని తాము విశ్వసిస్తున్నామని , తాము మా పరిశోధనను కొనసాగించడానికి నవజాత శిశువుల చికిత్స రంగాన్ని మరింత సహకారం అందించడానికి ఎదురు చూస్తున్నామని తెలిపారు.

బస్తీ సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి గ్రామంలో గల చాకలి బస్తీ, మంగలి బస్తి, కుమ్మరి బస్తీల్లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలపైన సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏ.ఈ శివ ప్రకాష్, శానిటేషన్ సూపర్వైజర్ వినయ్ కాంత్ రెడ్డి, వాటర్ వర్క్స్ కుమార్, ఎంటోమోలజీ సూపర్వైజర్ నరేశ్, సీఓ సుజాతా, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ కూకట్ పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు,కూకట్ పల్లి గ్రామం బస్తీ కమిటీ అధ్యక్షుడు ప్రేమ కుమార్, మధు నాయీ, శేఖర్, వెంకటేష్, రమేష్, నర్సింగ్ సాయి తదితరులు పాల్గొన్నారు .

పెండింగ్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట్ డివిజన్ లోని బబ్బుగూడ, కబీర్ నగర్, మోతీనగర్ ఎక్టెన్షన్ అవంతి నగర్ లలో స్థానిక సమస్యలపై మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,కబీర్ నగర్ లోనీ నాలా పక్కన నివాసం ఉండే వాళ్ల వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ,చేపట్టిన నాలా రిటర్నింగ్ వాల్ పనులు తుది దశకు చేరుకున్నాయని, దీని వల్ల ముంపు సమస్య తగ్గడమే కాకుండా రోడ్డు సైతం వెడల్పు అవుతుందని తెలిపారు. మిగిలిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొ న్నారు,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్య క్షులు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, తిరుపతి, మాజీద్, జోసెఫ్, కండోదర్, అబ్బులు, జైరాజ్, శ్రీనివాస్, హరిబాబు, సుందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'నియంతగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో రాజ్యాంగ ప్రకారం ప్రారంభించాల్సి ఉండగా అవేమీ లెక్క చేయకుండా ప్రధాని మోడీ మొండిగా నియంతగా వ్యవహరిస్తూ పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరావు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. నూతన పార్లమెంట్ భవనానికి బీ.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణం చేయకపోవడాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆదివాసీలకు గౌరవం ఇవ్వకుండా రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ఈ విధంగా అవమానించడం అంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లేనని అన్నారు. బీజేపీ విధానాలను దేశ ప్రజలు గమనిస్తున్నారనీ, రానున్న రోజుల్లో బీజేపీని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు.

రంగారెడ్డి నగర్‌లో కూన శ్రీశైలం గౌడ్ పాదయాత్ర



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా" కార్యక్రమంలో భాగంగా మంగళవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి నగర్, పంచశీల కాలనీ, చెన్నారెడ్డి నగర్ లలో బీజేపీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాదయాత్ర చేశారు. పాదయాత్రలో ప్రజలు పలు సమస్యలను ఆయన దష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు యువకులు మాజీ ఎమ్మెల్యేకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ప్రభుత్వం ఇవ్వలేదని వాపోయారు. అనంతరం పలు బస్తీలలో బీజేపీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం పోరాటం చేయడానికే పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. మోస పూరిత వాగ్దానాలతో బీఆర్ఎస్ పార్టీ రెండు సార్లు గెలిచి ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు . ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్ , అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకుడు మోటే శ్రీనివాస్ యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పి. జగన్ మోహన్ రావ్, డివిజన్ అధ్యక్షులు పరుష వేణు, నాయకులు ఏర్వ వెంకట్, ప్రవీణ్, సంజయ్, బండారి నారాయణ, రాకేష్, నాగేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, జూల సందీప్, షాకీర్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్న మహిళలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళలు అన్ని రంగాల్లో పురోగతిస్తాదిస్తున్నారనీ, ఇందుకు అవకాశాలు నిండుగా ఉన్నాయనీ, నైపుణ్య విద్యను అభ్యసించిన వారికి మరీ ఎక్కువగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర ఎమర్జింగ్ టెక్నాలజీ డైరెక్టర్ లంకా రమాదేవి తెలిపారు. నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాల షేక్‌పేటలో మంగళవారం సీఎస్, ఈసీఎస్, ఐటీ కళాశాలలో రెండో (2019-23) బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు పట్టాలు అందజేసి ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ రాఘవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రమేష్ రెడ్డి హాజరై విద్యార్థినుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విభాగాధిపతి డా.సీత, ఐటీ విభాగాధిపతి డాక్టర్ రవిప్రకాశ్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు వారి తలితండ్రులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. మంగళ వారం జిల్లాలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూ అల్వాల్ మండలంలో ఉన్న నారాయణ కళాశాలలు అధిక మార్కులు, ర్యాంకుల పేరుతో బ్యానర్లు కట్టి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఒక్కొక్కరి నుంచి రూ. 50 వేల నుంచి 60వేల వరకు ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, దీనిపై జిల్లా డీఐఈవో స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా పలు ప్రయివేట్ కార్పొరేట్ కళాశాలలు అక్రమ అడ్మిషన్లతో పాటు ఫీజుల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయని, ఏడాది ఫీజులో 80-90శాతం చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. జీవో నెంబర్ 46ని అమలు చేయకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ కళాశాలలో ఫీజు స్ట్రక్చర్ అంటూ లేకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ.. విద్యను వ్యాపారమయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైన విద్యాశాఖ అధికారులు నిద్రమత్తును వీడి తక్షణమే ఫీజుల దోపిడిని అరికట్టాలని, లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని వెంకటేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాము, జిల్లా నాయకులు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డులు, నిధులు కేటాయించడం హర్షనీయం



నవతెలంగాణ-అడిక్‌మెట్

న్యాయవాదులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్‌కు నిధులు కేటాయించడం హర్షణీయమని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ గండ్ర మోహన్ రావు కు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి న్యాయవాదులకు ఇచ్చే హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్‌లో ప్రీమియం రూ.12 కోట్లు ఉంటుందన్నారు. సంక్షేమ ట్రస్టు ద్వారా ప్రిన్సిపాల్ నిధి రూ.100 కోట్లకు వచ్చే వడ్డీ రూ.6 కోట్లు ఉంటుందని తెలిపారు. గతంలో 20వేల మంది న్యాయవాదులు ఉన్నప్పుడు నిధిపై వచ్చే వడ్డీ న్యాయవాదుల హెల్త్ కార్డులకు, ఇన్సూరెన్స్‌కు సరిపో తుండే కానీ ప్రస్తుత న్యాయవాదుల సంఖ్య 40వేలకు చేరిన తరుణంలో ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులకు రూ.12 కోట్లు వ్యయం అవుతుందన్నారు. తమ సమస్యను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ గండ్ర మోహన్ రావు మిగిలిన డబ్బు రూ.7 కోట్ల ను న్యాయ వాదులకు అందించి మొత్తం రూ.12 కోట్లు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడానికి ఎలాంటి ఇబ్బందల్లేకుండా చేశారనీ, అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా శ్రీవారి రథోత్సవం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హిమాయత్‌నగర్ లోని టీటీడీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు మంగళవారం ఉదయం శ్రీవారి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్టు టీటీడీ ఏఈఓ రమేష్ బాబు, లోకల్ అడ్వైజరీ కమిటీ హైదరాబాద్ అధ్యక్షులు జి.వి.భాస్కర్‌రావు, ఉపాధ్యక్షులు కొమ్మిర వెంకట్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం అశ్వ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని హిమాయత్ నగర్ పుర వీధుల్లో వేలాది మంది భక్తుల నడుమ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవారి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, సతీమణి జి.కావ్య రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు, దర్శనం చేసుకున్నారు. వారితో పాటు డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ సందర్శన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ సందర్శించాడు. కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఎమ్మెల్యేకి కూరగాయల మార్కెట్‌లో నెలకొన్న రేకుల షెడ్లు, ఫ్లోరింగ్, ఇతర సమస్యలను దృష్టికి తీసుకెళ్లగా.. సానుకూలంగా స్పందించిన ఎమ్మెలల్యే సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సార అనిల్ ముదిరాజ్, మల్లారెడ్డి, గంప కృష్ణ, భూపతి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, వెంకటేష్, రాకేష్ శ్యాం, కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు ఆకిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బెల్లం కృష్ణ, దూడల మహేష్, ప్రధాన కార్యదర్శి భూపతి వెంకటేష్ గుప్తా, బానోతు రాములు నాయక్, సుధాకర్, కోశాధికారి, ఉప్పల ఆంజనేయులు గుప్తా, పుట్ట రవీందర్, రవి నాయక్, సూర్య కుమార్, యాదగిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీ నగర్‌కు చెందిన మహిపాల్ రెడ్డి మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో కుటుంబం బయటికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో పని చేయని స్థితిలో ఉండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, టస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవ, సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఆపదలో తమ ట్రస్టు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభినవ్ రెడ్డి, ముత్యాల కర్ణాకర్, చెరుకు వెంకటేష్, బానోతు జగన్ నాయక్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేరెడ్‌మెట్ డివిజన్‌లోని అంతయ్య కాలనీ, ఆర్కే పురం, నేరెడ్‌మెట్ ఎక్స్ రోడ్డు వద్ద సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి, జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు హాజరై సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1970లో ఏర్పడ్డ సీఐటీయూ ఐక్యత పోరాటం అనే నినాదంతో కార్మికవర్గం సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతుందన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలను ముందుకు తీసుకుపోయేందుకు సీఐటీయూ రాజీలేని పోరాటం చేసిందని





చెప్పారు. దేశవ్యాప్తంగా అతి పెద్ద సంఘం సీఐటీయూ అనీ, ఏ కార్మికుడికి ఏ సమస్య వచ్చినా కార్మిక ప్రయోజనాల కోసం రాజీ లేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రానున్న కాలంలో కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు, మతోన్మాద చర్యలను తిప్పి కొట్టడమే తమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

బేగంపేట్ : చిలకలగూడ, వారసిగూడలో సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ సీఐటీయూ జెండాని ఎగరవేసి అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో కార్మికవర్గం అగ్ర భాగాన నిలబడి శక్తి వంచన లేకుండా స్వతంత్ర పోరాటంలో సీఐటీయూ పాల్గొన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ నాయకులు మధు, నర్సింగరావు, ఎల్లస్వామి, పర్శరాం, మల్లేష్, సుధాకర్, రమేష్, జగన్, వెంకన్న, శ్రీను, రాజ్, తదితరులు పాల్గొన్నారు.

నాచారం : సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాచారం పారిశ్రామిక వాడలోని యునైటెడ్ పీరియడ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.గణేష్ పాల్గొని జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కష్టజీవులకు అండ సీఐటీయూ జెండా అన్నారు. దేశవ్యాప్తంగా 21 సమ్మెలను జయప్రదం చేసి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో సీఐటీయూ కీలక భూమిక పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అబ్దుల్లా, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజ్ కుమార్, రాము, సంతోష్, బాలరాజ్, శ్రీహరి, అల్తాఫ్, నారాయణరెడ్డి, నరేందర్, వెంకట్ రెడ్డి, బాబు, కవిత, అంజమ్మ, శ్యామల, అండాలు, ఎల్లమ్మ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని కల్యాణ్ నగర్‌లో రూ.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో అన్ని డివిజన్లలో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, అధికార ప్రతినిధి సతీష్ కుమార్, మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, సంతోష్ రాందాస్, కాలనీ వాసులు శ్రీమాన్ నారాయణ, భాస్కర్‌రావు, సోమేశ్వర్ రావు, వెంకట్‌రమణ, రమణరావు, రవి బాబు, నవీన్, సుభాష్, రమేష్, బాబు సింగ్, తదితరులు పాల్గొన్నారు

వీరాంజనేయ స్వామి పునర్ ప్రతిష్ఠ మహెూత్సవం

వీరాంజనేయ స్వామి పునర్ ప్రతిష్ఠ, దీప స్తంభం ప్రతిష్ఠ మహెూత్సవానికి మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ అభివృద్ధికి ఎమ్మెల్యే రూ.లక్ష, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ రూ.లక్ష అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, గుండా నిరంజన్, పిట్ల శ్రీనివాస్, గంగాధర్ కృష్ణ, పీఎస్ శ్రీనివాస్, సూరి, సంతోష్ రాందాస్, ఆలయ కమిటీ సభ్యులు ఈశ్వర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, గంగాధర్, శ్రీకాంత్, నరేష్, అంజయ్య యాదవ్, బాలరాజ్ యాదవ్, వంశీ, నవీన్ యాదవ్, వినోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రైల్ విహార్ కాలనీలో కార్పొరేటర్ మార్నింగ్ వాక్

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని రైల్ విహార్ కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారులతో కలిసి మార్నింగ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీలో అవుట్లెట్ సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. పార్కులో పిచ్చి మొక్కలు, అసోసియేషన్ స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం వంటి పలు అంశాలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ యూజీడీ అధికారులతో మాట్లాడి 60 మీటర్ల ఔట్లెట్ నిర్మాణానికి, కాలనీ అసోసియేషన్ స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అర్బికల్చర్ అధికారులతో మాట్లాడి పార్కులో పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. డ్రయినేజీని శుభ్రం చేసే అంశంపై కూడా యూజీడీ అధికారులకు ఆదేశాలు జారీ



చేశారు. కాలనీలో వోల్టేజీ సమస్య, వీధిలైట్ల సమస్యపై ట్రాన్స్ కో అధికారులతో మాట్లాడారు. రైల్ విహార్ కాలనీ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన అధికారులు స్వరూప, కరుణాకర్, ఉదయ్, నరసింహ, కాలనీ అధ్యక్షులు బి.ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ ముత్తు మారన్, కాలనీవాసులు హనుమంతు నాయక్, జయతి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, ప్రభు గౌడ్, ధనుంజయ్ గౌడ్, మురళి గౌడ్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

80 ఏండ్ల వృద్ధుడికి గట్టిబడిపోయిన మెడ, వెన్నెముక





- మెడ పైకి ఎత్తలేక తీవ్రమైన సమస్య
- కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో 8 గంటల సంక్లిష్ట శస్త్రచికిత్స
- వృద్ధుడికి తిరిగి ప్రాణం పోసిన స్పైన్ సర్జన్ డాక్టర్ కె.శ్రీకృష్ణ చైతన్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆయన వయసు దాదాపు 80 ఏండ్లు. సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠలున్న వ్యక్తి. కానీ ఐదేండ్లుగా ఆయన సరిగా నడవలేకపోతున్నారు, మెడ నిలబెట్టలేకపోతున్నారు. వెన్నెముక, మెడ కలిసి గట్టిగా కర్రలా అయిపోవడంతో ఆయన మెడ కిందకు వాలిపోయింది. ఈ సమస్య వల్ల మూడేండ్ల నుంచి నిద్ర కూడా సరిగా ఉండట్లేదు. వైద్యపరిభాషలో దీన్ని యాంకీలోజింగ్ స్పాండిలైటిస్ అంటారు. సాధారణంగా మన వెన్నెముక కావల్సిన చోట కొంత వంపు తిరిగి ఉంటుంది. ఇలా వంపు తిరగకుండా తిన్నగా గట్టిబడిపోవడం వల్ల మెడను నిలబెట్టలేకుండా ముందుకు వాల్చేయాల్సి వస్తుంది. దానివల్ల ఎదురుగా ఉన్న వస్తువులను చూడలేరు, సరిగా నడవలేరు, పడుకోలేరు. ఈ సమస్యలతో పలు ఆస్పత్రుల చుట్టూ తిరిగిన ఆ వయోవృద్ధుడు.. చివరకు కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. అక్కడ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, స్పైన్ సర్జన్ డాక్టర్ కె.శ్రీకృష్ణ చైతన్య ఆయనకు పలురకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సమస్యకు పరిష్కారం అత్యంత సంక్లిష్టమైనది. చాలా రిస్కుతో కూడుకున్నది. దాంతో రోగికి, ఆయన కుటుంబ సభ్యులకు పెడికిల్ సబ్‌ట్రాక్షన్ ఆస్టియోటమీ అనే ఈ శస్త్రచికిత్స గురించి డాక్టర్ కె.శ్రీకృష్ణ చైతన్య వివరించారు. ఇది అత్యంత అధునాతనమైన శస్త్రచికిత్స గానీ, ఇందులో రిస్కు చాలా ఎక్కువగా ఉంటుంది. నేవిగేషన్ లాంటి అత్యాధునిక సదుపాయాలు ఉండటం, నైపుణ్యం కలిగిన వైద్యులు కూడా అందుబాటులో ఉండటంతో శస్త్రచికిత్స చేయొచ్చని తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో భాగంగా వెన్నెముకలోని కొంత భాగాన్ని తొలగించి, అవకరాన్ని సరి చేస్తారు. ఇందులో కోణాలను అత్యంత జాగ్రత్తగా లెక్కించాలి. ఏ మాత్రం చిన్న తేడా వచ్చినా రోగికి శాశ్వతంగా ఇబ్బందులు వస్తాయి. మొత్తం అన్ని కోణాలను అత్యంత అప్రమత్తతతో లెక్కించిన తర్వాత వెన్నెముకలోని ఎల్3 భాగం నుంచి 30 డిగ్రీల ఎముకను తొలగించాలని నిర్ణయించారు. దానివల్ల వెన్నెముక మళ్లీ సాధారణ స్థాయికి వచ్చి, మెడను మామూలుగా నిలబెట్టగలిగే పరిస్థితి ఉంటుంది. ముందుగా రోగి వెన్నెముకకు 3డి ప్రింటింగ్ తీసుకుని, అవకరానికి అన్ని కోణాలనూ లెక్కించారు. కంప్యూటర్ నేవిగేషన్ సహాయంతో శస్త్రచికిత్స ప్రారంభించారు. ఇందుకు ప్రత్యేకమైన ఆపరేషన్ టేబుల్‌ను కూడా వినియోగించారు. ఇంట్రా ఆపరేటివ్ న్యూరల్ మానిటరింగ్ ద్వారా మొత్తం శస్త్రచికిత్స జరిగింది. దీనికి 8 గంటల సమయం పట్టగా, 1500 మిల్లీలీటర్ల రక్తం పోయింది. దాన్నంతటినీ తిరిగి ఎక్కించడంతో రోగి పూర్తిగా కోలుకున్నారు. శస్త్రచికిత్స జరిగినంతసేపూ ఆయనకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా మత్తువైద్య నిపుణులు సైతం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకున్నారు. ఆయన మెడ కూడా ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంది. ఈ శస్త్రచికిత్స ద్వారా తనకు మళ్లీ ప్రాణం పోశారని ఆ వయోవృద్ధుడు ఆనందం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



వినాయక్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలకృష్ణ గుప్త తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనంతరావు మృతుడి నివాసానికి వెళ్లి సంతాపం తెలిపారు. వారి కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్, జీఎన్‌వీ.సతీష్ కుమార్, రాముయాదవ్, ఎస్ఆర్ ప్రసాద్, పాషా, ఆగమయ్య, బాలరాజు, పేపర్ శీను, తదితరులు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని సాయినగర్ కాలనీలో సీడీపీ నిధుల ద్వారా రూ.78 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైప్ లైన్ అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దప్పు గిరిబాబు, ప్రధాన కార్యదర్శి సారా అనిల్ ముదిరాజ్, బీఆర్ఎస్



సీనియర్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, జయకృష్ణ, సంపత్, వెంకటేష్, చంద్రమౌళి, యాదగిరి, కృష్ణ, రాకేష్, శ్యామ్, సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు సార వినోద్ ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, రామచందర్, ప్రధాన కార్యదర్శి అచ్చయ్య, యాదగిరి, నర్సింగ్, వీరస్వామి, శ్రీధర్, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సినిమాలు చూసి చోరీ

- దుకాణంలో పనిచేసే వ్యక్తే సూత్రధారి
- 573 గ్రాముల బంగారం స్వాధీనం
- బంగారం చోరీ కేసులో నలుగురు అంతరాష్ట్ర నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐటీ అధికారులమంటూ సికింద్రాబాద్ పాట్ మార్కెట్లోని బంగారం దుకాణంలో పట్ట పగలు చోరీకి పాల్పడిన కేసును నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన అంతరాష్ట్ర ముఠాలోని నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి ఏడు బంగారం బిస్కెట్లను (573 గ్రాములు) స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీలు జోయేల్ డేవిస్, చందనా దీప్తి, పీ.రాధాకిషన్‌రావుతో కలిసి నగర సీపీ సీవీ ఆనంద్ వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన రెహమాన్ గఫూర్ అత్తర్, జాకీర్ ఘనీ అత్తర్, ప్రవీణ్ యాదవ్, ఆకాశ్ అరుణ్ హెూవిల్‌తోపాటు ఖాన్‌పూర్‌కు చెందిన అభిజిత్ కుమార్ గోడికే, అమోల్ గణపాత్రవ్ జాదవ్, గోవాకు చెందిన సిద్ధార్థ్, కర్ణాటకాకు చెందిన సంజేయ్ పర్శురాం జాదావ్, గోవాకు చెందిన సుభం వినోద్ జాదవ్, అజయ్ వినోద్ జాదవ్‌లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఖానాపూర్‌కు చెందిన జాకీర్ నెల రోజుల క్రితం సికింద్రాబాద్‌లోని హర్షా మెటల్ దుకాణంలో సేల్స్‌మెన్‌గా చేరాడు. వివిధ బంగారం దుకాణాల్లో నగల తయారీకి ఆర్డర్‌లు తీసుకుని, వారి నుంచి బంగారం తీసుకొచ్చేవాడు. ప్రతి రోజూ కిలోల కొద్ది బంగారాన్ని కలెక్ట్ చేస్తుండేవాడు. ఈ క్రమంలో వాటిని చోరీ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా వారి స్నేహితులకు విషయం చెప్పాడు. అందరూ కలిసి చోరీ చేసేందుకు సూర్య నటించిన గ్యాంగ్, అక్షయ్ కుమార్ నటించిన 'స్పెషల్ 26' సినిమాలు చూసి చోరీకి పథకం వేశారు. 24న రైళ్లు, బస్సులో సికింద్రాబాద్‌కు చేరుకున్నారు. ప్యాట్నీ సెంటర్‌లో ఢిల్లీ లాడ్జ్‌లో రూములను అద్దెకు తీసుకున్నారు. రెండు రోజులపాటు రెక్కీ నిర్వహించారు. 27న ఉదయం రద్దీగా ఉండే సికింద్రాబాద్ హబ్ మార్కెట్లోన్ని బాలాజీ జ్యువెలరీకి ఆరుగురు నిందితులు వచ్చి ఐటీ అధికారులమంటూ సిబ్బందిని ఓ గదిలో బంధించారు. తనిఖీల పేరుతో 17 బంగారం బిస్కెట్లను స్వాధీనం చేసుకుని ఉడాయించారు. నిందితులు ఎలాంటి ఆధారాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో కేసు దర్యాప్తు పోలీసులకు సవాల్‌గా మారింది. సిద్ధివినాయక జ్యువెలరీ మేనేజర్ వికాష్ ఖేడేకర్ ఫిర్యాదు మేరకు మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. దుకాణంలోని మొత్తం సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారించగా ఆభరణాల దుకాణంలో పనిచేసే వ్యక్తి ఇచ్చిన సమాచారంతో చోరీ చేసినట్టు గుర్తించారు. జాకీర్ నుంచి వివరాలు సేకరించిన పోలీసులు మహారాష్ట్రలోని ఖానాపూర్‌కు వెళ్లి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి, 10 బంగారం బిస్కెట్లు స్వాధీనం చేసుకోవాల్సి ఉందనీ, వారి కోసం మహారాష్ట్రలో ప్రత్యేక బందాలు గాలిస్తున్నాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ బీ.రమేష్, ఇన్‌స్పెక్టర్లు టీ.శ్రీనాథ్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఎస్ఐలు బీ.అశోక్ రెడ్డి, కే.శ్రీకాంత్, అనంత చారీ, బీ.అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి

- కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్ యాదవ్
- కంటోన్మెంట్ ముఖ్య నేతలతో సమావేశం



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు తెలంగాణలో పార్టీని అధికారంలోకి తెచ్చి సోనియాగాంధీకి గిఫ్టుగా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం బోయిన్‌పల్లి గాంధీ ఐడీఎల్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కంటోన్మెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో కృషి చేయాలన్నారు. పార్టీ తెలంగాణలో బలంగా ఉందనీ, అధికారంలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారనీ, అలాంటి నాయకుని నీడలో మనమంతా శ్రమించి జంట నగరాలతో పాటు అన్ని నియోజకవర్గాల్లో పార్టీని పటిష్ఠం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కంటోన్మెంట్‌లో 500 మంది కార్యకర్తలు, బైక్ ర్యాలీతో ప్రతి డివిజన్ నుంచి ప్రారంభమై బషీర్ బాగ్‌లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు రావాలని సూచించారు. జూన్ రెండో తేదీన జరిగే ఈ కార్యక్రమాన్ని విజయం చేయాలని కంటోన్మెంట్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీనియర్, జూనియర్ నాయకులు అనే విభేదాలు లేకుండా పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త వారి వంతు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిబి దేవేందర్, పారసాని రామ్ కుమార్, బొల్లు కిషన్, బలవంత రెడ్డి, వినోద్ కుమార్, నరసింహ, వరదరాని, యాదగిరి, భరత్, ప్రకాష్ ఇమామ్ బాయ్ పాల్గొన్నారు.

మా గేటును అక్రమంగా కూల్చివేశారు



- తహశీల్దార్‌కు స్కౌట్ అధికారుల ఫిర్యాదు

నవతెలంగాణ-బేగంపేట్

చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సికింద్రాబాద్ జిల్లా కార్యాలయం గేట్లు సికింద్రాబాద్ ఫైర్ సిబ్బంది అక్రమంగా కూల్చి వేశారని సికింద్రాబాద్ తహసీల్దార్ శైలజకు స్కౌట్ అధికారులు ఫిర్యాదు చేశారు. 1913లో బ్రిటీష్ ప్రభుత్వంలో లోకల్ బాయ్ స్కౌట్ అసోసియేషన్‌గా రిజిస్టర్ అయిన తమ సంస్థకు బ్రిటీష్ కంటోన్మెంట్ 1933లో ఈ భవనాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం లోకల్ బాయ్ స్కౌట్ అసోసియేషన్‌గా ఉన్న తమ సంస్థ బాయ్ స్కౌట్ అసోసియేషన్‌గా, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా రూపాంతరం చెందిందని తహసీల్దార్‌కు వివరించారు. 70వ దశకంలో పాన్ బజార్ లో ఉన్న ఫైర్ స్టేషన్ ను తమ కార్యాలయం ముందు ఏర్పాటు చేశారనీ, కాలక్రమేనా పక్కనే మరో భవనాన్ని నిర్మించారనీ, ఈ క్రమంలో రెండు భవనాల మధ్యన తమ కార్యాలయానికి చెందిన ఔట్ గేట్ ఉందని తహశీల్దార్‌కు వివరించారు. శనివారం ఉదయం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డీఎఫ్ఓ, ఎస్ఎఫ్ఓలు వారి సిబ్బందితో కలిసి ఆ గేటును కూల్చివేసి ఔట్ గేట్‌ను మూసివేసారని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి కె.రమేష్ చందర్, సహాయ కమిషనర్ డాక్టర్ ఎం.హెచ్. భతేన, కార్యనిర్వాహక కమిషనర్ ఎస్.విజయభాస్కర్, కోశాధికారి ఎం.రాజశేఖర్ రెడ్డి, స్కౌట్ మాస్టర్లు గౌరి నాథ్, విష్ణు ప్రసాద్, వనం రాజు, నాగేంద్ర ఉన్నారు.

బండ చెరువు సుందరీకరణకు చర్యలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



బండ చెరువు సుందరీకరణకు తగిన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ బండ చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బండ చెరువును కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. చెరువులో మురుగు నీటి శుద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుర్రపు డెక్క తొలగించి, దోమల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్, రామూయాదవ్, సత్తయ్య ఫైజల్, ఆదినారాయణ, సందీప్ గౌడ్, రఘు యాదవ్, సంతోష్ రాందాస్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడిగా లోకేష్ గుప్త



నవతెలంగాణ -నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా కొప్పు రావూరి లోకేష్ గుప్త నియామకమయ్యారు. హైదరాబాదులోని నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లోకేష్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ చింతల రజినీకాంత్, చిరుమామిల్ల హర్షిత్, ఐవీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి 30లక్షల రూపాయలను సీసీ రోడ్డు కోసం మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నిట్టు కృష్ణ, సత్యనారాయణ, ప్రభాకర్, రణధీర్ రెడ్డి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాల స్వర్ణ యుగం తెలంగాణ రాష్ట్రం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

సంక్షేమాల స్వర్ణ యుగం తెలంగాణ రాష్ట్రం అని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో పురాతనమైన ఖిల్లా మైసమ్మ దేవాలయ అభివృద్ధికి కోటి రూపాయలు కేటాయించిన సందర్భంగా..దేవాలయంలో చేపట్టాల్సిన పనులను మంగళవారం దేవాలయ చైర్మన్ గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, అధికారులు, నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తూ, ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. మేము హిందూవులం అని గొంతు చించుకొని అరిచే వాళ్ళు దేవాలయాల అభివృద్ధికి ఒక రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలో పురాతనమైన దేవాలయాల అభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి.. రూ.5 కోట్లు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు అరవింద శర్మ, బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ నరసింహ గౌడ్, నేలకొండ శ్రీనివాసరెడ్డి, లింగస్వామి గౌడ్, సాజిద్, వెంకటేష్ గౌడ్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, దేవేందర్, శేఖర్, జగన్, శ్రీరాములు, దీపు, మహేష్, నియోజకవర్గ మహిళా పటేల్ సునీత రెడ్డి, మాధవి, స్వప్న రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించేది సీఐటీయూ మాత్రమే

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి



నవతెలంగాణ-హయత్ నగర్

రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించేది సీఐటీయూ మాత్రమే అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హయత్ నగర్ సర్కిల్‌లోని క్రీడా విభాగంలో (మెట్ట వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో) మంగళవారం యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యత వర్ధిల్లాలి, బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం- కార్మిక వర్గ ఐక్యతను సాధిద్దాం అని పిలుపునిచ్చారు. నేటికీ సీఐటీయూ ఏర్పడి 73 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. నాటినుండి నేటి వరకు కార్మిక వర్గ ఐక్యతను చాటి చెప్పుతూ..ఐక్యంగా పోరాడుతూనే ఉందన్నారు. ఇంకా ప్రజా వ్యతిరేక విధానాలను, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ముందుకెళుతుందని వివరించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీస్తుందని విమర్శించారు. కులాలు, మతాలు పేరు చెప్పి చీలుస్తూ విభజన సృష్టిస్తుందని, కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ఈ కుట్రను కార్మిక వర్గం అర్థం చేసుకొని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు అభివృద్ధి కూడా కుంటుపడిందన్నారు. ఇంకా కార్మికుల శ్రమ దోపిడి పెరిగిందని వాపోయారు. పెట్టుబడి దారుల లాభాలు గణనీయంగా పెరిగాయని, మోడీ పాలనలో దేశాధిక వ్యవస్థ తిరోగమనములో కొనసాగుతుందని చెప్పారు. ద్రవ్యోల్బణం పెరిగిందని, కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దేశ ఆర్థిక సార్వభౌమత్వం స్వాలంబనకు ముప్పు వాటిల్లుతుందని మండిపడ్డారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం, నేషనల్ మ్యానిటైజేషన్ పైప్ లైన్ పేరిట కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ ఆస్తులను తెగ నమ్మడం, ఎల్ఐసీ, జీఐసీ బ్యాంకింగ్ రంగ ఆర్థిక సంస్థలను బలహీనపరచడం రైల్వేలు, పోర్టులు, బొగ్గు బావులు, టెలికం, విద్యుత్ సంస్థలు, నేషనల్ హైవే పెట్రోలియం కంపెనీ భూములు, స్టీల్ ప్రభుత్వ గోదాముల వంటి అన్ని రకాల కీలక రంగాల ఆస్తులను తాకట్టు పెడుతుందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు జీవిత బీమా సంస్థ నుండి ప్రజల సొమ్మును ఆదానికి ఎలా ధారాధత్వం చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సిహెచ్ కృష్ణయ్య, రావుల రాజు, బి. బాలరాజు, దర్శన్, ప్రసాద్, బాలయ్య, తులాల్ రెడ్డి, సత్తయ్య, ఎల్లమ్మ, రమాదేవి, సుకన్య, లింగమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ- నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోలు డివిజన్ ప్రాంతంలో ఐదు ఎకరాలలో మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని డివిజన్‌లోని 30 కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. తర్వాత ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని కలిసి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డివిజన్‌లోని విద్యార్థులు, యువకులకు క్రీడా మైదానం లేదన్నారు. దీంతో వారు దూర ప్రాంతంలో ఉన్న ఓయూ క్యాంపస్, సరూర్నగర్ ఇండోర్ స్టేడియం, ఇతర రోడ్లపై ఆడుకోవాల్సి వస్తుందని వివరించారు. హెచ్ఎండీఏ అధికారులతో చర్చించి నాగోలు డివిజన్‌లోని జైపూర్ కాలనీ స్మశాన వాటిక పక్కనున్న పెద్ద గోతులను పూడ్చి ఆట స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు శ్యామల యాదగిరి, రాగిరి మురళీమోహన్ విజయసింహారెడ్డి, సంపత్ కుమార్, శ్రీనివాసు క్రీడా కోచులు లక్ష్మణ్ గౌడ్, కుమారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ ఉత్సవాలపై సమావేశం



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై నియోజకవర్గ వ్యాప్తంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహి ంచాలని కోరారు. మనం చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని సూచించారు. జూన్ 2 నుండి 22 వరకు జరిగే దశాబ్ది ఉత్స వాల్లో అధికారులు తొమ్మిదేండ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వ హయాంలో చేప ట్టిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ పండుగ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్,రెవెన్యూ, జీహెచ్ఎంసీ, లేక్స్, విద్యాశాఖ, హాస్పిటల్స్, ఎస్ఎన్‌డీపీ, ఫారెస్ట్, ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

నాగోల్‌లో ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ- నాగోల్

సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మిక సంఘం బీసీ డబ్ల్యూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్ రంగారెడ్డి, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి జి. చైతన్య, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లె పాక వీరయ్యలు హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో తొమ్మిదేళ్లుగా సరళీకృత ఆర్థిక విధానాలను దూకుడుగా అమలు చేస్తుందని విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదనే భయంతో కార్మిక వర్గం ఐక్యతను పక్కదారి పట్టించేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటర్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మికుల సీఐటీయూ నాయకులు ఎండీ లతీఫ్, ఎల్ శంకర్, కే.చంద్రయ్య, డి.రవి, ఏ. బొందయ్య, ఏ. శ్రీను, డి. వెంకటేష్, పి. సత్యం, బి. బాలా గౌడ్, శ్రీను, సోమయ్య, పి రామస్వామి, జే. రామస్వామి, సిహెచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో గ్రామ స్థాయిలో 19 ఏండ్ల నుంచి పనిచేస్తున్న 17,606 మంది వీవోఏల సమస్యలను పరిష్కరించి, సమ్మెను వెంటనే విర మింపచేయాలని ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి.కృష్ణ మోహన్ సీఎంకు రాసిన లేఖలో కోరారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో వారు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని, సర్వేలలో వీరిని రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటున్నదని వాపోయారు. ఇంత కష్టపడుతున్నప్పటికీ వీవోఏలకు సెర్ప్ నుంచి కేవలం రూ.3,900 గౌరవ వేతనమే దక్కుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసిన రాష్ట్ర సర్కారుకు 19 ఏండ్ల నుంచి పనిచేస్తున్న వీవోఏలు కనిపించకపోవడం బాధాకరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు, అణచివేత చర్యలు, బెదిరింపులకు పాల్పడినా వీవోఏలు 42 రోజులుగా తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని గుర్తుచేశారు. వీవోఏలు గొంతెమ్మ కోరికలేం కోరట్లేదని, వారి డిమాండ్లన్నీ న్యాయబద్ధమైనవేనని వివరించారు. వాటిని పరిష్కరించి సమ్మెను వెంటనే విరమింపచేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు.

బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా పారంద శ్రీనివాస్ నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బర్రె రాజ్ కుమార్ మంగళవారం శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని అందించినందుకు పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ.. ఎస్సీలను చైతన్య పరుస్తూ ముందుకు నడుస్తానని హామీ ఇచ్చారు. తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ బోడ రాజశేఖర్, ఎల్బీనగర్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ కొంగరి నవీన్ కుమార్, బీఎన్‌రెడ్డి డివిజన్ అధ్యక్షుడు కొంగరి నర్సింగరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాజ సేవలో యువత ముందుండాలి

- రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ బషారత్ ఉల్లా



నవతెలంగాణ- సంతోష్ నగర్

సమాజ సేవలో యువత ముందుండాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ బషారత్ ఉల్లా అన్నారు. యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని కిల్ వాట్ రోడ్ ఉర్దూ మస్కాన్ హాల్లో వార్షిక అవార్డు వేదికను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బదురుద్దీన్, సౌత్ బాంబ్, ఫైసల్ బాంబ్, సలహాకాసేరి, ఏడీఎంఏ ఖాన్, హైకోర్టు న్యాయవాది అసయ్యుద్దీన్, రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ బషారత్ ఉల్లా ప్రారంభించారు. తర్వాత సమాజ సేవలో ముందున్న నాయకులు, యువతను శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాబోయే తరాలకు గుర్తుండేలా సమాజ సేవలో ముందుకు రావాలని సూచించారు. అనంతరం అధికారులు ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు నిరాజ్ సింగ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జంగల్ సెక్రెటరీ మహమ్మద్ ఆసిఫ్, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ రంజిత్ కౌర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంఏ హమీద్, వరంగల్ జిల్లా మీర్జా ఖాదర్ బేగ్, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

'పేద విద్యార్థులకు సాయం చేస్తాం'



నవతెలంగాణ - చైతన్యపురి

పేద విద్యార్థుల చదువులకు సాయం చేస్తామని 1988 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని చైతన్య హైస్కూల్ 1988 బెస్ట్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆర్కే పురంలోని ఓ హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు చదువు చెప్పిన గురువులను సత్కరి ంచారు. తర్వాత అల్మ్నిఅసోసియేషన్ కమిటీగా ఏర్పడ్డారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పేద విద్యార్థులను చదివించడంలో తమ వంతు సాయం అందిస్తామన్నారు. 35 ఏండ్ల తర్వాత అందరం కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కోటేశ్వర్‌రెడ్డి, ఇందిర, సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పూర్వవిద్యార్థులు అనిల్, కృష్ణ, జగదీష్, సంధ్య, కల్పన, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-వనస్థలిపురం

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీకి చెందిన పేరూరి సాయిరాం కృష్ణ (57), గత కొంత కాలంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్నాడు. ఇతనికి మతిస్థిమితం సరిగా లేదు. వివాహం కూడా కాలేదు. ఈనెల 26న ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో సాయిరాం తన ఇంట్లో వారికి వాకింగ్‌కు వెళుతున్నానని చెప్పి వెళ్ళి పోయాడు. ఎంతసేపు చూసినా అతను ఇంటికి రాలేదు. దీంతో పలు ప్రాంతాల్లో వెతికారు. ఎంతకీ అతని ఆచూకీ లభించకపోవడంతో సాయిరాం అన్న సత్యనారాయణ వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనదారులకు జరిమానా



నవతెలంగాణ - వనస్థలిపురం

ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న నలుగురు యువకులకు వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు మంగళవారం జరిమానా విధించారు. వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ ఎల్.బాలు చోహన్ తెలిపిన వివరాలు ప్రకారం వాహనాలకు నెంబర్ లేకుండా తిరుగుతున్న ఎల్బీనగర్ కి చెందిన ఎస్.బాలరాజు, నల్లగొండ దేవరకొండకు చెందిన వి.గానయ్య, ఉప్పుగూడకి చెందిన పి.అనిల్ కుమార్, బోడుప్పల్‌కి చెందిన చాంద్ పుష్పలను నలుగురు యువకులను వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి వాహనాలను స్వాధీనం చేసుకుని మంగళవారం సెవన్ మెట్రోపాలిటీ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామన్నారు. మెజిస్ట్రేట్ ఒక్కొక్కరికి మూడు వేలు చొప్పున జరిమానాతో పాటు ఒక్కొక్కరు ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీ చెయ్యాలని జరిమానా విధించారు. వాహనదారులు చట్టానికి లోబడి ప్రయాణించాలని, తమ వాహనాల నెంబర్లను ఏమాత్రం సరిగ్గా లేకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ బాలు హెచ్చరించారు. వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రయాణించాలని ఆయన కోరారు.

'ప్రతీ చోట దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవాలి'



నవతెలంగాణ-ఘట్‌కేసర్

పోచారం మున్సిపల్ పరిధిలో ప్రతి చోట తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కమిషనర్ ఆర్ర సురేష్, కౌన్సిల్ సభ్యులు గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగి రెడ్డి సాయి రెడ్డి, ఆకిటి శైలజ, బైర హిమ, బాలగోని వెంకటేష్ గౌడ్, మెట్టు బల్ రెడ్డి, నల్లవెల్లి లక్ష్మి, బెజ్జంకి హరిప్రసాదరావు, సామల శ్రీలత, సుర్వి రవీందర్, అభవతిని సరిత, మోటుపల్లి పోచమ్మ, సుర్విసుదాలక్ష్మి, బద్దం మమతారాణి, మున్సిపల్ ఏఈ కే.నరేష్ కుమార్, మేనేజర్ టీ.నర్సింలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులకు అండగా ఉంటా'



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కార్మికులకు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్ అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్‌పీటీ వద్ద యాదాద్రి కార్ ట్రావెల్స్ అసోసియేషన్‌లో పనిచేసిన రఘు, రాజులకు యూనియన్ నుండి వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలను బ్యాంక్ లో డిపాసిట్ చేసినట్లు ఆయన చెప్పారు. ప్రతి డ్రైవర్, ఓనర్లు సంఘటితమై పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు భీమనపల్లి కనకయ్య, అధ్యక్ష, కార్యదర్శి ఉప్పలయ్య శీను, ఆంజనేయులు, సురేష్, నాగిరెడ్డి, గోపి, కృష్ణ, లక్ష్మణ్, నాని, జనార్దన్, శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి సమాజంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాటం తప్పదు అని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సుబ్రహ్మణ్యం కాలనీలో మాస్ క్లాస్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తాం- కార్మిక ఐక్యతను సాధిద్దాం అనే నినాదంతో మంగళవారం సీఐటీయూ కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జెండా పుట్టి 53 ఏండ్లు పూర్తైన సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని మండిపడ్డారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు దాసరి బాబు, అధ్యక్షులు ఉదయ్, ప్రధాన కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షుడు ప్రమోద్, సహ కార్యదర్శి రాజేష్, కోశాధికారి రాజు, సహాయ కార్యదర్శి మణి, ఉప సహ కార్యదర్శి, ఉపాధ్యక్షులు కుమార్, సలహాదారులు ఎస్ నిరంజన్, కన్వీనర్‌గా జే. పెంటయ్య, కమిటీ సభ్యులు విశ్వనాథ్, మంజునాథ్, పరశురాం, జంగయ్య, రాజేష్, మంజునాథు, రామ్, శివ, సత్యం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ పూరి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్‌లోని పవన్ పూరి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. పవన్ పూరి కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కాలనీ అధ్యక్షుడు మేకల సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, డివిజన్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. డివిజన్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రోడ్డు రవాణ, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు గండికోట యాదయ్య, కంచర్ల చంద్రా రెడ్డి, భాస్కరా చారి, వేముల రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్ చీర తిరుమలేష్, తలారి సత్య ప్రకాష్, గోపాల్ ముదిరాజ్, మేక సురేందర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు శివ, జగదీష్, గుండెబోయిన చందు యాదవ్, గూడూరు గౌతమ్ రెడ్డి, యూత్ నాయకులు గండికోట, శ్రీనాథ్, శివ, మణి, శ్రీరామ్, అరవింద్, అనిల్, రాజు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండల జనరల్ సెక్రటరీగా పవన్ కుమార్



నవతెలంగాణ-ఘట్కేసర్

భారతీయ జనతా పార్టీ మండల సెక్రటరీగా డోలి పవన్ కుమార్ ను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు చలవాది ప్రవీణ్ రావు తెలిపారు. మండలంలోని అవుషాపూర్ స్టార్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పట్లను విక్రమ్ రెడ్డి సమక్షంలో ఆయన పవన్‌కుమార్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పాఠ్య పుస్తకాల దందాను అరికట్టాలి'



నవతెలంగాణ - హయత్‌నగర్

ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు చేస్తున్న పాఠ్య పుస్తకాల వ్యాపారాన్ని విద్యా శాఖ అధికారులు అరికట్టాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయాత్ నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఉన్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



చైతన్యపురి డివిజన్‌లోని భవాని నగర్ మెయిన్ రోడ్‌లో ఎస్‌వీ ఇంటి దోశ హెూటల్ ను మంగళవారం కార్పొరేటర్ రంగ నరసింహ గుప్త ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చైతన్యపురి

జూన్ 2 నుంచి దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ- ఘట్కేసర్

జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఘట్కే సర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పా వని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యక్రమంలో మంగళవారం ముల్లి పావని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు కావొస్తున్న సందర్భంగా ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొక్క సంగీత, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి, మల్లేష్ జహంగీర్, బేతల నర్సింగ్ రావు, కుతడి రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ, పల్లె అరుణ, ఎస్ కె షౌకత్ మియా, బొక్క సురేందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అంజి రెడ్డి, ఎంవోరల్మెంట్ ఇంజనీర్ రాజేష్, స్వచ్ఛ సర్వేక్షన్ ఇంచార్జి యోగేష్ , వర్క్ ఇన్‌స్పెక్టర్ సన్నీ రాకేష్, బిల్ కలెకర్లు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఆరోగ్యాన్ని నాశనం చేసే పిడిబాకు..!

నవతెలంగాణ-సిటీబ్యూరో



సరదాగా ఒక్కసారి మొదలైన ధూమపానం వ్యసనంగా మారి ఎందరో బలి అవుతూనే ఉన్నారు. ప్రాణాంతకమైన పొగాకును నియంత్రించాలని 1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో 1988, ఏప్రిల్ 7ను ధూమపాన రహిత దినోత్సవంగా పిలుపునిచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా పొగాకు వినియోగదారులను ఏప్రిల్ 7వ తేదీన 24 గంటల పాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరింది. దాన్ని అనుసరించి విజంభిస్తున్న పొగాకు మహమ్మారి నుండి ప్రజలను చైతన్య పరచడం కోసం 1988లో జరిగిన సమావేశంలో ప్రతి ఏడాదీ మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది. పొగాకు వాడకంలో భారతదేశం రెండో స్థానంలో ఉందని సర్వేలు చెబుతున్నాయి. ఈ వివరాలను రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్, కార్ఖానా, సికింద్రాబాద్, డైరెక్టర్ అండ్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్, డా.పాలంకి సత్య దత్తాత్రేయ వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, పొగాకు ప్రతి ఏడాదీ 8 మిలియన్ల మందిని అంటే 80 లక్షల మందిని చంపుతోంది. భూమి మీద పర్యావరణాన్ని కూడా నాశనం చేస్తోంది. పొగాకు సాగు, ఉత్పత్తి, పంపిణీ, వినియోగం.. దాని తర్వాత వస్తున్న వ్యర్థాల ద్వారా మానవ ఆరోగ్యానికి మరింత హాని చేస్తోంది. పొగాకు భూమిని కలుషితం చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. పొగాకు సాగు, తయారీ దాని రసాయనాలతో మనం తాగే నీరు, నేల, బీచ్‌లు, నగర, పట్టణ వీధులను విషపూరితం చేస్తుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ భారత్‌లో రోజురోజుకూ ప్రధాన ఆరోగ్య సమస్యగా మారుతోంది. పొగాకు వాడకం ఇదే విధంగా కొనసాగితే.. మన దేశంలో వచ్చే ఐదేండ్లలో లక్ష కంటే ఎక్కువ కొత్త ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు నమోదవుతాయని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. దేశంలో దాదాపు 2 కోట్లా 70 లక్షల మంది పొగాకును నిత్యం వినియోగిస్తున్నారు. దేశ జనాభాలో 15 ఏండ్లకు పైబడ్డ వారు 28.6శాతం మంది ప్రస్తుతం పొగాకు ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అందులో పురుషులు 42.4శాతం, మహిళలు 14.2శాతం మంది ఉన్నట్టు రిపోర్టులు సూచిస్తున్నాయి. తెలంగాణలో వచ్చే ఐదేండ్లలో క్యాన్సర్ భారం 12.5 శాతం పెరిగే అవకాశం ఉందని తాజాగా చేసిన పరిశోధనలో వెల్లడైంది. రాష్ట్ర క్యాన్సర్ ఫ్యాక్ట్ షీట్ ప్రకారం, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మేటిక్స్ అండ్ రీసెర్ విడుదల చేసిన రీసెర్చ్ రిపోర్ట్ ప్రకారం ప్రస్తుతం వినియోగమవుతున్న పొగాకు ట్రెండ్ ఆధారంగా, కొత్త క్యాన్సర్ కేసులు 2020లో 47,620 నుంచి 2025 నాటికి 53,565కి పెరుగుతాయని ఆ రిపోర్ట్ పేర్కొన్నది.

పొగాకుతో యువత జీవితం మసి

నవతెలంగాణ-సిటీబ్యూరో



పొగాకుతో యువత జీవితం మసి అవుతుందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్-ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 సందర్భంగా నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకులో విష పదార్థాలు రోగనిరోధక వ్యవస్థను బలహీనం చేస్తాయన్నారు. ఈ మధ్య కాలంలో యుక్త వయసులోనే గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల మత్యువుకు కారణాల్లో గుండెజబ్బు మూడో స్థానంలో ఉందని చెప్పారు. పొగాకు వల్ల ఆందోళన, ఒత్తిడి పెరగడం, ఏకగ్రత, జ్ఞాపకశక్తి తగ్గడం జరుగుతుందని తెలిపారు. హెచ్పీవీ, క్యాన్సర్లుకు దారితీయొచ్చని చెప్పారు. దీని మూలంగా శుక్ర కణాలు దెబ్బతిని, సంతానం కలగటమూ కష్ట మవుతుందని తెలిపారు. ఇంట్లో ఎవరైనా సిగరెట్లు కాలుస్తుంటే వీటి నుంచి వెలువడే పొగను గర్భిణులు పీల్చుకోవడం వల్ల పిండం ఎదుగుదల కుంటుపడొచ్చొని చెప్పారు. ఇటీవల ప్రీ వెడ్డింగ్ షూట్‌లో పొగతాగుతూ తీస్తున్నారు. పెద్దలు ఆలోచించి, పిల్లల అలవాట్లను ఒక కంట కనిపెట్టి, వారి జీవితం కాలాన్ని పెంచాలని కోరారు. ఆడవారిలో పొగతాగే అలవాటు బాగా పెరుగుతుందన్నారు. మీరు ఆరోగ్యంగా ఉంటే సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్ట్స్ సంఘ ప్రధాన కార్యదర్శి పి.రమేష్ కుమార్ మాట్లాడుతూ పొగాకు వాడకం వల్ల జీవనకాలం పదేండ్లు తగ్గుతుందని చెప్పారు. 'చాలా రోజులుగా తాగుతున్నాం కదా. ఏమీ అవలేదు కదా. ఏమీ కాదు' అనుకోవద్దని చెప్పారు. ఏ వయసువారైనా పొగ అలవాటును మానేయడం మేలని తెలిపారు. సైన్స్ టీచర్ పి.సురేష్ కుమార్ మాట్లాడుతూ చిన్న వయసులోనే పొగాకు వాడకం బాగా పెరిగిందని చెప్పారు. తల్లి దండ్రులు జాగ్రత్త పడకపోతే పిల్లలు అంతమైపోయో ప్రమాదముందని హెచ్చరించారు. మనదేశంలో జబ్బులకు, మరణాలకు కారణమవుతున్న ప్రధాన అంశాల్లో పొగాకు అలవాటు ఒకటని చెప్పారు. దీని మూలంగా ఏటా సుమారు 13.5 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.పి.స్వరూపారాణి, జి.కృష్ణ వేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఎన్టీయూలో శేషేంద్ర శర్మ 16వ వర్ధంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

కూకట్‌పల్లి జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రాంగణంలోని ఆడిటోరియంలో ప్రముఖ రచయిత గుంటూరు శేషేంద్ర శర్మ 16వ వర్ధంతి సాహిత్య సదస్సుకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేఎన్టీయూ వీసీ కట్టా నరసింహ రెడ్డి, సాహిత్య సదస్సు నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. శేషేంద్ర శర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సాహిత్య సదస్సు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రముఖ డాక్టర్, కవి లంక శివరామ ప్రసాద్‌కి శేషేంద్ర జీవిత సాఫల్య పురస్కారం అవార్డును అందజేశారు. కవిత్వ సంపుటి, ఆత్మ కాపీ టేబుల్ బుక్, తెలంగాణ, ఆధునిక మహా భారతం



పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ "కవిగా, విమర్శకుడిగా, సాహిత్య వేత్తగా, వక్తగా గుంటూరు శేషేంద్ర శర్మ గొప్ప ఖ్యాతిని పొందరన్నారు. ఆయన మున్సిపల్ కమిషనర్‌గా కూడా విశేషమైన సేవలను అందించారని తెలిపారు. నా దేశం నా ప్రజలు, నీరై పారిపోయింది గొరిల్లా, రక్త రేనా వంటి రచనల ద్వారా మంచి గుర్తింపు ఆయన పొందారని తెలిపారు. 1975లో విడుదలైన ప్రముఖ తెలుగు సినిమా "ముత్యాల ముగ్గు"లో నిదురించే తోటలోకి పాట ఒకటి ఉంది వచ్చింది అనే పాటను ఆయన రాసారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కవులు, కళాకారుల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారిని ఆదుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా రచయిత కావడం వల్ల కళా రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ వీసీ కట్టా నరసింహ రెడ్డి, ప్రముఖ డాక్టర్ లంక శివరామ ప్రసాద్, ప్రొఫెసర్ రఘు, ప్రొఫెసర్ రామ చంద్రమౌళి, అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీధర్, ప్రముఖ సినీ నటులు ఎల్‌బీ శ్రీరాం, ఎస్.శివారెడ్డి, పత్తి పాక మోహన్, మంత్రి శ్రీదేవి, సత్యకి, జె.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

రాహుల్ సిప్లిగంజ్‌కు మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభినందనలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో భాగంగా లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా సంబరాల్లో ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్‌గా అస్కార్ అవార్డు గ్రహీత రాహుల్ సిప్లిగంజ్ పాల్గొని క్రీడాకారులకు తన పాటలతో ఇన్స్పిరేషన్ కలిగించిన సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ అభినం దించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సూచనల మేరకు తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి, దేశానికి సరిపడా క్రీడాకారులను అందించాలని లక్ష్యంతో మొట్టమొదటి సారిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో 33 జిల్లాల నుంచి ఎంపికైన సుమారు 6 వేల మంది క్రీడాకారులు 18 క్రీడాంశాల్లో హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల గుర్తింపు పొందిన 6 క్రీడా స్టేడియాల్లో నేడు జరుగుతున్న సెమీఫైనల్, రేపు జరిగే ఫైనల్ మ్యాచ్‌లను, ముగింపు కార్యక్రమాలను వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎంతో సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.



గెల్లు శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ గౌరవ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో హిమాయత్‌నగర్‌లోని టూరిజం కార్పొరేషన్ కార్యాలయంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఆల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.బొల్గం విజయ్ భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం ప్రవీణ్, రాష్ట్ర కో-ర్డినేటర్ నల్లతీగల మధు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు కార్యదర్శిగా టి.కాంతారావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు కార్యదర్శిగా టి.కాంతారావు నియామకమయ్యాడు. రెండేండ్లుగా నిజామాబాద్ ఈఐ (ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్)గా, హైదరాబాద్ ఈఐగా పని చేశారు. తెలంగాణ రాష్ట్ర లైసెన్స్ బోర్డు కార్యదర్శిగా మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు కార్యదర్శిగా పనిచేసిన అధికారి డిప్యూటీ డీఈ గా ఉన్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ప్రతి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ లైసెన్స్ బోర్డు ద్వారా తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని కాంట్రాక్టర్లకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మాజీ మెంబర్ నక్క యాదగిరి, జేఏసీ ఎలక్ట్రికల్ కాంట్రాక్టు చైర్మన్ పి.భాస్కర్. తెలంగాణ బీ గ్రేడ్ ఎలక్ట్రికల్



కాంట్రాక్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నేమల బెనర్జీ, సీనియర్ ఎలక్ట్రికల్ కాంటాక్ట్ ఎన్ రాజు, ఎం.నర్సిరెడ్డి, డి.వాసు, మహేష్, బి.శేఖర్, రాంరెడ్డి, రాము, కె.కాంతారావు పూలమాలతో సత్కరించారు.



డివిజన్‌ను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌ను అభివృద్ధి పథంలో నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీలో రూ.92 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రూ.22 లక్షలతో ఆదర్శ నగర్‌లో చేపట్టిన రోడ్డు క్రాసింగ్ కల్వర్టు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌ల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటిస్తూ ఆయా కాలనీల అవసరాలను గుర్తించి దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్వరూప, కాలనీ సంఘాల అధ్యక్షులు యాదగిరి, నర్సింగ్,అధికారులు పాల్గొన్నారు.

పి.నారాయణకు నాచారం కార్మిక సంఘం నాయకుల అభినందనలు



నవతెలంగాణ-నాచారం

రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నారాయణను నాచారం కార్మిక సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కార్మిక హక్కులను కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. కార్మికవర్గ హక్కులు, చట్టాలను కాపాడటం కోసం కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌ను నియమించి కార్మిక పక్షపాత ప్రభుత్వంగా కృషి చేస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తి సలహా మండలి చైర్మన్ కావడం రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు యాదవ్, నాయకులు చిదురాల యాకస్వామి, రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు, డ్రయినేజీ, మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఓల్డ్ అల్వాల్‌లోని శ్రీ లక్ష్మి నగర్ కాలనీలో మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు జలమండలి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓల్డ్ అల్వాల్ అధ్యక్షులు బి.నాగేశ్వర్



రావు ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ లో సత్వరమే మంచి నీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేయాలని జలమండలి మేనేజర్ మల్లికార్జున్ ను ఆదేశించారు. కల్లు కాంపౌండ్ నుండి రామాలయం గుడి వెంబడి నుండి వర్షపు నీరు పోయేలా డ్రయినేజీ పైప్ లైన్, రోడ్డు నిర్మాణం చేపట్టాలనీ, ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. బలవంత రెడ్డి వినతి ప్రకారం శ్రీనివాస్ నగర్ కాలనీ, భారత్ నగర్ కాలనీల్లో శ్రీ బేకరి నుంచి అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



మురుగు అవస్థలు ఉండొద్దు

నవతెలంగాణ-బంజారాహిల్స్

నాలాలపై నివాసముండే వారికి మురుగు అవస్థలు ఉండొద్దని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న బస్తీలో పర్యటన కార్యక్రమంలో భాగంగా ఆయన బంజరాహిల్స్ డివిజన్ ఉదయ నగర్ కాలనీ, సింగడి కుంట బస్తీల్లో జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డ్ జీఎం హరీష్ శంకర్ ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. అక్కడ ఉన్న సమస్యలను ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకుని వెంటనే అధికారులకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



స్పందించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండి మెయిన్ రోడ్డు వద్ద సివారేజీ పైప్ లైన్ పగిలిపోయిందని స్థానికులు కార్పొరేటర్ సామల హేమ దష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించారు. అధికారులతో మాట్లాడి సివరేజి లైన్ ఉప్పొంగకుండా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా పి.పద్మారావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బహుజన్ రిపబ్లిక్ సోషలిస్టు పార్టీ (బీఆర్ఎస్పీ) వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ సురేష్ మానె ఆధ్వర్యంలో పార్టీ శాఖను రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్టు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా హైకోర్టు న్యాయవాది పి.పద్మారావు, ట్రెజరర్లుగా హైకోర్టు న్యాయవాది సామ్రాట్ వేణుగోపాల్, బి.రమేష్ కుమార్ లను ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. 'బహుజన హితాయ' పార్టీ మూల సిద్ధాంతం అని, 75 ఏండ్ల స్వాతంత్ర్యంలో బహుజనులపై వివక్ష రాజకీయ, సాంఘిక, ఆర్థిక, విద్యా, వైద్య రంగాలలో అసమానత కొనసాగుతోందన్నారు. వీజీఆర్ నారగోని, ప్రొఫెసర్లు అన్వర్ ఖాన్, వెంకటర్ దాస్, సీహెచ్. బాలకష్ణ, భారతీయ భీమ్ సేన నాయ కులు ఎం.డానియేల్, సౌత్ ఇండియా ఇన్‌చార్జీ, ప్రధాన కార్యదర్శి చేపూరి రాజు, వైస్ ప్రెసిడెంట్ ఆవుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



కాచిగూడ తెలంగాణ బజరంగ్ సేన స్టేట్ కార్యాల యంలో నూతనంగా పదవి స్వీకరించిన ఠాగూర్ వికాస్ సింగ్ కు, తెలంగాణ బజరంగ్ సేన ప్రెసిడెంట్ ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు, తెలంగాణ భజరంగ్ సేన మహిళా అధ్యక్షురాలు రజిని ఆధ్వర్యంలోకాచిగూడ లోని స్టేట్ కార్యాలయంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు, సిటీ సెక్రెటరీ శ్రీనివాస్ గుప్తా , మనోజ్ గుప్తా జాయింట్ సెక్రెటరీ పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట.

ఎల్‌బీనగర్ కార్ గ్యారేజ్‌లో భారీ అగ్నిప్రమాదం

సుమారు 40 సెకండ్ హ్యాండ్ కార్లు దగ్ధం

నవతెలంగాణ-హయత్ నగర్



నగరంలో కనీసం వారానికి ఎక్కడో ఒక చోట అగ్నిప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం ఎల్‌బీ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బీ వీ కే థియేటర్ పక్కన ఉన్న కార్ ఓ మెన్ కార్ అనే గ్యారేజ్‌లో భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న హయత్ నగర్ ఫైర్ ఇన్‌స్పెక్టర్ శీనయ్య తన సిబ్బంది తో ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే మంటలు అదుపులోకి రాక పోవడంతో మల్కాజిగిరి, గౌలి గూడ,మలక్ పేట పరిధిలో ఉన్న ఫైర్ వాహనాలు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. మొత్తం అందులో ఉన్న సుమారు40 సెకండ్ హ్యాండ్ వాహ నాలు దగ్ధం అయ్యాయని పోలీసులు తెలిపారు. మంటలకు గల కారణాలు షార్ట్ సర్క్యూట్ ఆ..లేక ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయ అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి.గ్యారేజ్ లో సిలిండర్లు ఉండడంతో వాటికి మంటలు అంటుకోవడంతో భారీగా శబ్దాలు రావడంతో భయాందోళనకు గురైనట్టు స్థానికులు చెబుతున్నారు. పిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీఎం కేసీఆర్ ఆశీస్సులతో వైద్య రంగం అభివృద్ధి

- తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఆశీస్సులతో రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మారుస్తున్నామని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు (డి హెచ్)డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. హెల్త్ డైరెక్టర్‌గా ఐదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టీఎన్జీవో డీఎం హెచ్ఎస్ యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో డీఎంహెచ్ ఎస్ కార్యాలయం ప్రాంగణంలో డీహెచ్ డాక్టర్ శ్రీనివాసరావుకు అభినందన సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు పూలమాలవేసి బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో తాను ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఐదేండ్ల పదవీ కాలంలో రెండేండ్లు కోవిడ్ కష్టకాలం ఎదు రైందనీ, అయినా వెరవకుండా మెరుగైన చికిత్సలు, ఎంతోమందికి వ్యాక్సిన్లు అందజేసిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. కోవిడ్ బారిన పడిన ఎంతో మంది రోగులను కాపాడిన ఘనత వైద్యశాఖకు ఉందన్నారు. వైద్యశాఖ ఉద్యోగులు తన అన్నదమ్ములనీ, తాను ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఎండీ పుష్ప, జాయింట్ డైరెక్టర్ సుధీర్, డీడీ శ్వేత, శేఖర్, శంకర్ టీఎన్జీఓస్ ఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్షులు మామిడి ప్రభాకర్, సల్లాఉద్దీన్, ప్రధాన కార్యదర్శి హరి, ట్రెజరర్ క్రాంతి కిరణ్, చక్రి, ప్రభాకర్, కిరణ్ రెడ్డి ఉద్యోగులు పాల్గొన్నారు.

త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయండి



నవతెలంగాణ-ఓయూ

లాలాపేట లోని సాయి నగర్‌లో చేపడుతున్న డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలనీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన లాలాపేట సాయి నగర్ లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల్లో జాప్యం నెలకొందని అసంతప్తి వ్యక్తం చేశారు. వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ సెల్ అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. అలాగే లాలాపేట లో రూ.6 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న స్విమ్మింగ్ ఫూల్ పనులను, రూ.6.99 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను డిప్యూటీ స్పీకర్ ఈ సందర్భంగా తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యత పాటించాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.

ముజీబ్ ఆధ్వర్యంలో అత్యవసరం సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో జిల్లా కార్యవర్గంతో పాటు వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను ఉద్దేశిస్తూ రాష్ట్రం పది వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో సీఎం కేసీఆర్‌కు జిల్లా తరపునుంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమాలు వివరాలు ఇలా..

రాష్ట్రావతరణ దినోత్సవాన్ని(జూన్ 2) పురస్కరించుకుని ఉదయం 10గంటలకు గృహకల్ప కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడి నుంచి అమరవీరుల స్తూపం వరకు ఉద్యోగులతో ర్యాలీ నిర్వహిస్తారు. ఆతర్వాత కేక్ కట్‌చేస్తారు. జూన్ 9వ తేదీన కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులతో జిల్లా కార్యాలయంలో సుపరిపాలనపై సదస్సు ఉంటుంది. 14న మహిళా ఉద్యోగుల కోసం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు ఉంటుంది. 19వ తేదీన మొక్కలు నాటడం, వాటి సంరక్షణ బాధ్యతలు, 22న అమరవీరుల సంస్మరణ, జిల్లా ఉద్యమకారులకు సన్మానంతో పాటు గృహకల్ప ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఉద్యోగులతో సభ నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభ సందర్భంగా సీఎం కేసీఆర్ జిల్లా పక్షాన తక్షణమే ఉద్యోగుల కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, జులై నుంచి పీఆర్సీ కమిటీ వేసి ఐ.ఆర్, డి.ఏ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో మిడ్-డే-మీల్స్ కార్యక్రమం అమలు కోసం అసిస్టెంట్ డైరెక్టర్లు(10), ఆఫీస్ సూపరింటెండెంట్(10), సీనియర్ అసిస్టెంట్(20) పోస్టులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఆర్డర్ ఇవ్వాలని ఆయన ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్.మురళి రాజు కేంద్ర సంఘం ఈసీ మెంబర్‌గా నియమితులైన సందర్భంగా ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం, వివిధ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంకా వీడని యువకుడి మృతి మిస్టరీ..

నవతెలంగాణ-హయత్ నగర్



నగర శివారు ప్రాంతమైన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుళ్ళిన రాజేష్ అనే యువకుడి మృత దేహం లభ్యమైన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే వివాహేతర సంబంధం కారణంగానే రాజేష్ మృతి కి కారణంగా పోలీసులు అనుమానిస్తున్నట్టు తెలిసింది. అయితే ఇంకా పూర్తి స్థాయిలో కేసు వివరాలు తేలలేదు. ములుగు జిల్లా పంచాక్తులపల్లికి చెందిన రాజేష్ రెండేండ్ల క్రితం హైదరాబాద్ లో బీటెక్ పూర్తి చేసుకున్న తర్వాత స్నేహితుల తో కలిసి నగరంలో హస్టల్ లో ఉంటున్నాడు. చివరిసారిగా ఈనెల 22 న చైతన్యపురిలోని తన స్నేహితుడు సాయి ప్రకాష్ ఉంటున్న హాస్టల్ నుంచి ఓ పెండ్లికి వెళ్తున్నా అని చెప్పి బయటకు వెళ్ళాడు. 24 నుంచి ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయలేదు. రాజేష్ కు హయత్ నగర్ డివిజన్ పరిధిలోని నివాసం ఉంటున్న ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని అనుమానాలు ఉన్నాయి. ఈ విషయం మహిళ ఇంట్లో తెలియడంతో ఇంట్లో తరచు గొడవలు జరిగేవని తెలిసింది. అయితే మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఆత్మహత్య తర్వాత ఆమె ఇంటి చుట్టూ రాజేష్ అనుమానాస్పదంగా తిరిగడంతో మృతురాలి భర్త, ఆమె కుమారుడు,
అతని స్నేహితులు మందలించినట్టు సమాచారం. ఆ తర్వాత రాజేష్ చనిపోయాడా..? బాడీ తీసుకొచ్చి కుంట్లూరు లో పడేసారా..? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే మహిళ కూడా విషం తాగిందా..లేక భర్త బలవంతంగా తాగించాడా అనే కోణంలోనూ పోలీసుల అనుమానిస్తున్నారు. 26న రాజేష్ మృతి చెందగా అతని శరీర భాగాలు పూర్తిగా పాడై పోవడంతో రాజేష్ విసరను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

'సోయం బాబురావుపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-అంబర్‌పేట

క్రిస్టియన్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ సోయం బాబురావుపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఏకే గిడియోను బాబు, యువ జన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఇస్సాక్ పాల్ డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదిలాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంపీ సోయం బాబూరావు క్రిస్టియన్ల పై బుల్లెట్లు దించుతామని హెచ్చరిస్తూ ప్రసంగించడం పట్ల తీవ్రంగా ఖండించారు. ప్రజా స్వామ్య దేశంలో ఎవరు ఏ మతమైనా స్వీకరించవచ్చు అనీ, అది వారి వ్యక్తిగత అభి ప్రాయం అనీ, ఈ విషయంలో ఎంపీ జోక్యం చేసుకుంటూ క్రిస్టియన్ల పట్ల అవమా నకరంగా మాట్లాడటాన్ని వారు తప్పుబట్టారు. సోయం బాబురావు సభ్యత్వాన్ని రద్దు చేయాలనీ, పోలీసులు చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయ స్థానాలు, మానవ హక్కుల సంఘాలు సుమోటాగా స్వీకరించి అతన్ని చట్టపరంగా శిక్షించాలన్నారు. పార్లమెంట్ స్పీకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించనున్నట్టు వారు వెల్లడించారు. వెంటనే సోయం బాబురావు క్రైస్తవులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా సోయం బాబురావుకు వ్యతిరేకంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

మాల జేఏసీ వర్కింగ్ చైర్మెన్‌గా మంచాల లింగస్వామి

నవతెలంగాణ-ఓయూ



ఓయూ వేదికగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారుడు, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) వ్యవస్థాపకుల్లో ఒకడిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గత పదేండ్లుగా పని చేస్తున్న డా. మంచాల లింగస్వామిని మాల జేఏసీ వర్కింగ్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లక్డీకాపూల్‌లో వివిధ మాల సంఘాలు పాల్గొన్న సమావేశంలో మాల సంఘాల జేఏసీ చైర్మెన్ జి.చెన్న య్య డాక్టర్ మంచాల లింగస్వామిని వర్కింగ్ చైర్మన్‌గా నియమిస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం డాక్టర్ మంచాల లింగస్వామి మీడియాతో మాట్లాడుతూ. "అణగారిన వర్గాల హక్కుల కోసం గొంతెత్తి నినదించి అణిచివేతలకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన మాలలు నేడు తమ స్వంత కులం ప్రయోజనాల కోసం ఉద్యమిం చాల్సిన సమయం ఆసన్నమైంది. దళిత బంధు పథకంలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగింది. దళిత బంధు రెండో విడతలో మాలలకు 50 శాతం కేటాయించాలి. మాలలు రాజకీయాల్ని శాసించే శక్తిగా ఎదగాలి. మాలల అస్థిత్వం, ఆత్మగౌరవం, హక్కులు, అవకాశాల కోసం కోసం సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో అభ్యున్నతి కోసం నా వంతు కషి చేస్తానని" అన్నారు.

'దేవస్థాన అభివృద్ధికి సహకరించండి'

నవతెలంగాణ-అంబర్‌పేట



మహంకాళి ఆలయ అభివద్ధికి సహకరించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అంబర్ పేట మహంకాళి దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో కోరారు. మంగళవారం అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి అధ్వర్యంలో మంత్రిని కలిశారు. రాబోయే రోజుల్లో బోనాల పండుగకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో వర్షపు నీరు నిలువకుండ చూడాలని, పైప్ లైన్ పనులు, ఫ్లై ఓవర్ పనుల వల్ల ధ్వంసమైన రోడ్లు డ్రయినేజీ వ్యవస్థను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తు సంబంధిత అధికారులకు సమాచారం అందించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ పి.జ్ఞానేశ్వర్ గౌడ్ సీనియర్ నాయకులు కె .దుర్గాప్రసాద్ రెడ్డి, జి . లక్ష్మణ్ గౌడ్ ,పి.గిరిధర్ గౌడ్ ,కమిటీ సభ్యులు వై శంకర్ గౌడ్ ,రగంపల్లి రాజు, మల్లిఖార్జున్ గౌడ్, సీహెచ్ సుధాకర్ , జీ శ్రీధర్ గౌడ్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ప్రపంచ గమనం

మరోసారి చైనాపై విరుచుకుపడనున్న బైడెన్-మీడియా



చైనా డెఫెన్స్ పరిశ్రమలో అమెరికా పెట్టుబడులను నియంత్రించటానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఒక ఎక్సిక్యూటివ్ ఆర్డర్‌ను తయారు చేస్తున్నట్టు ఒక అజ్ఞాత వనరు అందించిన సమాచారం ఆధారంగా ఆక్సియోస్ వార్తా సంస్థ రిపోర్ట్ చేసింది. అమెరికా తీసుకుంటున్న ఇటువంటి చర్యలను చైనా "ఆర్థిక బలాత్కారం"గా పేర్కొంటోంది. ఈ ఎక్సిక్యూటివ్ ఆర్డర్ మరి కొన్ని రోజుల్లో విడుదల అవుతుందని ఆక్సియోస్ రాసింది.

ఈ ఆర్డర్ ఎప్పుడో రావలసిందని, జి-7 దేశాలన్నింటితో ఇటువంటి విధానాన్ని అవలంబించేలా చేయాలనే ఉద్దేశం ఉండటంవల్ల ఇది ఆలస్యం అయినదని అమెరికా మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ నెలలో జపాన్ లోని హిరోషిమాలో జరిగిన జి-7 సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. చైనా "డిఫెన్స్ పరిశ్రమ"ను ఎంత విస్తృతంగా నిర్వచిస్తారనే విషయంపట్ల ఇంకా స్పష్టత రాలేదు.

చైనా మిలిటరీ-ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ దాదాపు ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉంది. దీనిపై ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఆంక్షలు విధించాడు. ఇది కాకుండా వివిధ టెక్నాలజీలు రక్షణ రంగాన్ని ప్రభావితం చేస్తాయనే పేరుతో "సెమీ కండక్టర్లు, కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల"పై ఆంక్షలు విధించే అవకాశముందని బ్లూమ్ బర్గ్ గత నెలలో రిపోర్ట్ చేసింది.

ఇప్పటికే అక్టోబర్ నెలలో చైనాకు సెమీకండక్టర్ల, సెమీకండక్టర్ల తయారీలో ఉపయోగించే హార్డ్ వేర్, సాఫ్ట్‌వేర్‌ల ఎగుమతులపైన అమెరికా ఆంక్షలను విధించింది. అంతేకాకుండా చైనాను సెమీకండక్టర్ సప్లై చైన్ల నుంచి మినహాయించేందుకు "చిప్ 4 ఎలియన్స్" పేరుతో జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ దేశాలతో అమెరికా చర్చలు జరుపుతోంది. ఈ చర్యలను జాతీయ భద్రతకు సంబంధించిన విషయంగా అమెరికా సమర్థించుకుంటోంది. అయితే ఈ చర్యల "వాస్తవ లక్ష్యం చైనా తనను తాను అభివృద్ధి చేసుకునే హక్కును లేకుండా చేయటమేనని, ఇది ఆర్థిక బలాత్కారం తప్ప మరొకటి కాదు" అని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్ బిన్ ప్రకటించాడు.

టర్కీ అధ్యక్షుడిగా ఎర్డోగన్ తిరిగి ఎన్నిక



కెమాల్ కిలిక్ దరోగ్లును ఓడించి తయ్యిప్ ఎర్డోగన్ మూడవసారి టర్కీ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు టర్కీ సుప్రీమ్ ఎలెక్షన్ కౌన్సిల్ సోమవారం నాడు ప్రకటించింది. ఈ ఎన్నికల్లో ఎర్డోగన్‌కు 52.14 శాతం ఓట్లురాగా, కిలిక్ దరోగ్లుకు 47.86 శాతం ఓట్లు వచ్చాయని సుప్రీమ్ ఎలెక్షన్ కౌన్సిల్ చైర్మన్ అహమ్మద్ యెనీర్ ఒక పత్రికా సమావేశంలో చెప్పాడు. ఎలెక్షన్ కౌన్సిల్ విడుదల చేసిన సమాచారం ప్రకారం ఎర్డోగన్ తన ప్రత్యర్థిని 22 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచాడు.

"ఈరోజు ఎవరూ ఓడిపోలేదు. మన 8.5 కోట్ల పౌరులలో ప్రతి ఒక్కరూ గెలిచారు. ఎన్నికల ప్రచారంలో పేర్కొనబడిన తగవులను, తగాదాలను పక్కనపెట్టి, మన జాతి కన్నకలల కోసం, లక్ష్యాల కోసం ఐక్యమవ్వాల్సిన సమయం ఇది" అని రాజధాని అంకారాలోని అధ్యక్ష భవనం బయట చేసిన తన విజయానంతర ఉపన్యాసంలో ఎర్డోగన్ విజ్ఞప్తి చేశాడు.

ఆదివారం రాత్రి ఎన్నికలు ముగిసిన తరువాత కొన్ని గంటల్లోనే ఎర్డోగన్ తన ప్రత్యర్థి, కిలిక్ దరోగ్లు కంటే చాలా ముందున్నట్టు అందరికీ అర్థమైందని టర్కీ అనడోలు వార్తా సంస్థ పేర్కొంది. 98 శాతం ఓట్ల లెక్కింపు జరిగేటప్పటికే తాను గెలుపొందినట్టు, అందుకు దేశంలోని ప్రతి ఒక్కరికీ తాను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎర్డోగన్ తన ఇస్తాంబుల్ నివాసం బయట ప్రకటించాడు. ఈ ఎన్నికలకు ముందు మే14న జరిగిన మొదటి రౌండు ఎన్నికల్లో ఎర్డోగన్ ఆధిక్యంలో వున్నప్పటికీ ఆయనకు అధ్యక్షుడుగా గెలవటానికి కావలసిన 50 శాతం ఓట్లు పడలేదు. పర్యవసానంగా రెండవ రౌండు ఎన్నిక అనివార్యం అయింది. మూడవ అభ్యర్థి, సినాన్ ఒగాన్‌ను తొలగించి ఆదివారంనాడు రెండవ రౌండు ఎన్నికను నిర్వహించారు.

ఎర్డోగన్ 11 సంవత్సరాలపాటు టర్కీ ప్రధానిగా పనిచేసిన తరువాత 2014 నుంచి అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. ఆయన పాలనలో టర్కీ యూరోపియన్ యూనియన్‌లో చేరకుండా దూరంగా జరిగింది. ఉక్రెయిన్‌తో సహా ప్రాంతీయ ఘర్షణలను పరిష్కరించే శాంతికాముకుడి పాత్రను ఎర్డోగన్ పోషిస్తున్నాడు. ఆయన నాయకత్వంలోని టర్కీకి రష్యా, చైనాలతో మంచి వాణిజ్య, దౌత్య సంబంధాలున్నాయి. ఆయన ప్రత్యర్థి కిలిక్ దరోగ్లు ఎర్డోగన్ కంటే ఉదారవాది. నాటో కూటమి దేశాలతో దెబ్బతిన్న టర్కీ సంబంధాలను మెరుగుపర్చాలని, యూరోపియన్ యూనియన్‌లో చేరేందుకు చర్చలను తిరిగి మొదలెట్టాలని ఈయన ఆశించాడు. కిలిక్ దరోగ్లు తన ఓటమిని హుందాగా అంగీకరిస్తూ తన ఓటమికి విచారిస్తున్నాననీ, "నిజమైన ప్రజాస్వామ్యం"కోసం తన పోరాటం కొనసాగుందనీ ప్రకటించాడు.

నాటో దేశాలలో ఎర్డోగన్ నాయకత్వంలోని టర్కీ ఒక్కటే రష్యాపై ఆంక్షలను విధించలేదు. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక రష్యా, టర్కీ దేశాలమధ్య సంబంధాలు మరింతగా బలోపేతమయ్యాయి. తన విదేశాంగ విధానం సమతుల్యంగా ఉందని, టర్కీని ఒక ప్రాంతీయ ఇందన వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేయదలిచానని, ఇంధన ఉత్పత్తిదారులైన రష్యా, అజర్‌బైజన్ వంటి తూర్పు దేశాలకు, వినియోగదారులైన పశ్చిమ దేశాలకు మధ్య టర్కీ సంధానకర్త పాత్రను పోషిస్తుందని ఎర్డోగన్ అన్నాడు.

డ్రైవింగ్‌పై కేరళ యువతుల ఆసక్తి

కొచ్చి : కేరళ యువతులు డ్రైవింగ్ నేర్చుకోవడంపై ఆసక్తి కనబరుస్తున్నారు. గత సంవత్సరం కేరళలో సుమారు 11 లక్షల మంది డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్) పొందగా వారిలో 40శాతం మంది మహిళలే ఉన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎల్ఎల్ పొందుతున్న మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ఎల్ఎల్ పొందిన మహిళల సంఖ్యలో గోవా రెండో స్థానంలో ఉంది. అక్కడ ఎల్ఎల్ తీసుకున్న వారిలో 33శాతం మంది మహిళలే. అయితే ఉత్తరప్రదేశ్‌లో వీరి సంఖ్య అత్యంత తక్కువగా 5శాతం, బీహార్‌లో 3శాతం మాత్రమే ఉంది. విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం కారణంగా కేరళలో ఎక్కువ మంది మహిళలు డ్రైవింగ్ నేర్చుకోవడంపై మక్కువ చూపుతున్నారని నిపుణులు అభిప్రాయపడ్డారు. కేరళలో విద్యావంతులైన మహిళల సంఖ్య కూడా ఎక్కువే. ప్రజా జీవితంలో కూడా వారు చాలా క్రియాశీలకంగా వ్యవహరిస్తుంటారు. ఉద్యోగినులు ఎక్కువగా ద్విచక్ర వాహనాలు ఉపయోగిస్తున్నారు. యువతులే కాకుండా మధ్యవయస్కులైన మహిళలు కూడా డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని రవాణా శాఖ అధికారులు తెలిపారు.

రిటైర్డ్ జడ్జిలకు రెండేళ్లపాటు రాజకీయ పదవులొద్దు

- సుప్రీంకోర్టులో పిటీషన్

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలు పదవీ విరమణ చేసిన తరువాత రెండేళ్ల వరకూ గవర్నర్ వంటి రాజకీయ పదవులు స్వీకరించకుండా నిషేధం విధించాలని కోరుతూ పిటీషన్ దాఖలయింది. బాంబే లాయర్స్ అసోసియేషన్ సోమవారం సుప్రీంకోర్టులో ఈ పిటీషన్ దాఖలు చేసింది.

సుప్రీంకోర్టు మాజీ జడ్జి ఎస్ అబ్దుల్ నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఇటీవల నియమించడాన్ని పిటీషన్‌లో ప్రస్తావించారు. ఈ పిటిషన్ వేయడానికి ఇదే కారణమని తెలిపింది. ప్రజాస్వామ్య సూత్రాలను, రాజ్యాంగం యొక్క ప్రాథమిక లక్ష్యాన్ని కాపాడాలని పిటీషన్ కోరింది. బాబ్రీమసీదు-రామజన్మభూమి, 2016 నోట్ల రద్దుకు వ్యతిరేకంగా కేసుల్లో కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో జస్టిస్ నజీర్ ఒక న్యాయ మూర్తిగా ఉన్నారు.

డబుల్ ఇంజన్ పేరుతో పేదలపై బుల్డోజర్

మోడీ, యోగి ప్రభుత్వాలపై మండిపడ్డ బి.వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ చేసిన ప్రసంగం, అభివృద్ధి గురించి చెప్పిన గొప్పలు గ్రామీణ ప్రాంతాల్లో భూతద్దం పెట్టి వెతికినా కనిపించడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ విమర్శించారు. యూపీలో గ్రామీణ ప్రాంత ప్రజల స్థితిగతుల పరిశీలనకు వెంకట్ నాయకత్వాన మూడు రోజులుగా అనేక జిల్లాల్లో వ్యకాస బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గత రెండు రోజులుగా మురదాబాద్, బరేలీ జిల్లాలలో పర్యటించిన అనంతరం ఈ బృందం గమనించిన అంశాలను వెంకట్ మీడియాకు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కరువై, బతుకు బరువై, పెరుగుతున్న నిత్యావసర ధరలతో జీవనం సాగించలేక దేశంలోని అనేక ప్రాంతాలకు యూపీ ప్రజలు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తినటానికి తిండి లేక, పస్తులుంటున్న కుటుంబాలు అనేకం కనిపించాయని, ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం పేదలకు అందుబాటులో లేదని అన్నారు. ఉపాధికి కేంద్రం రూ.1,50,000 కోట్లు నిధులు కుదించినందున గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులన్నీ అటకెక్కాయని ఫలితంగా మోడీ, యోగి ప్రభుత్వాల పట్ల గ్రామీణ పేదల్లో తీవ్రమైన ఆగ్రహావేశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేకతను పక్కదారి పట్టించి, ప్రజలు ఐక్యం కాకుండా మతోన్మాద చర్యలను మోడీ, యోగి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ప్రయోగిస్తున్నదని విమర్శించారు. పేదలపై తమ ప్రతాపం చూపెడుతున్న యోగి ప్రభుత్వం యూపీలో సంపదనంతా లూటీ చేసేందుకు కార్పొరేట్లకు లైసెన్స్ ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రతిఘటించిన ప్రజలను, ఉద్యమకారులను లాఠీలు తూటాలతో అణిచివేతకు పాల్పడుతున్నారని, పేదలను పిట్టలను కాల్చినట్లు అమానుషంగా కాల్చి చంపుతున్నారని విమర్శించారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విచ్ఛిన్న చర్యలకు ఒడిగడుతున్నారని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 4 కోట్ల మంది దళితులు, 5 కోట్ల మంది ముస్లింలు ఉన్నారని, దేశంలోనే అనేక రాష్ట్రాల జనాభాకు రెట్టింపు సంఖ్యలో దళితులు మైనారిటీలు యూపీలో ఉన్నారని తెలిపారు. 80 శాతం దళితులు నేటికీ వ్యవసాయ కార్మికులుగానే ఉన్నారని, ఉపాధి కోసం వస్తున్న అరకొరా నిధులు కూడా వారికి దక్కటం లేదని అన్నారు. అధికారంలో ఉన్న బిజెపి, ఇతర నేతలు నకిలీ జాబు కార్డులతో ఉపాధి నిధులను దోచుకుంటున్నారన్నారు. చేసిన పనులకు కూడా వేతనాలు ఇవ్వకుండా వేధిస్తు న్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం అమలు ఉత్తరప్రదేశ్‌లో అత్యంత దారుణంగా ఉందని అన్నారు. ఈ అధ్యయన బృందంలో వెంకట్‌తో పాటు వ్యకాస నాయకులు బ్రిజ్ లాల్ భారతి, రాజీవ్, తాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇందిరాపార్కు వద్ద ఎంప్లాయీస్ యూనియన్ సామూహికదీక్షల్లో నేతలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయాలే చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు ఇలాంటి దుస్థితి వస్తుందని ఊహించలేదని ఆవేదన చెందారు. టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారంనాడిక్కడి ఇందిరాపార్కు వద్ద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సామూహిక నిరాహారదీక్షలు చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ దీక్షల్ని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ ప్రారంభించారు. పలు డిపోల నుంచి వచ్చిన ఆర్టీసీ కార్మికులు దీక్షల్లో కూర్చున్నారు. సీపీఐ రాష్ట్ర నాయకులు వీఎస్ బోస్, యూనియన్ అధ్యక్షులు ఎస్ బాబు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ముగింపు లోపు ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే, భవిష్యత్ ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం సీసీఎస్ బకాయిలు చెల్లించాలనీ, రెండు వేతన సవరణలు ఇవ్వాలనీ కోరారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపకపోగా రాష్ట్ర ప్రభుత్వం వారి హక్కుల్ని కూడా పూర్తిగా హరించివేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలో కార్మిక సంఘాల కార్యకలాపాలను రద్దు చేశారనీ, మూడు నెలల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశిస్తే, రాష్ట్రప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం, కార్మికశాఖ కమిషనర్ కార్యాలయాల నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. సింగరేణి, టిఎస్‌ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామని ప్రభుత్వం భయపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయ వ్యవస్థ సహా రాజ్యాంగ వ్యవస్థల్ని ఏమాత్రం గౌరవించట్లేదని విమర్శించారు. కార్మిక సంఘాలపై సర్కార్ ఎంత నిర్బంధం విధించినా, తాము పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామన్నారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి, ఆ తర్వాత వాటి ఊసే ఎత్తట్లేదని ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కార్మికులపై యాజమాన్యం వేధింపులు ఎక్కువయ్యాయనీ, చిన్న తప్పిదాలకు కూడా సస్పెన్షన్, రిమూవల్స్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 వేతన సవరణకు సంబంధించిన బాండ్ల సొమ్మును ఇంతవరకు కార్మికులకు విడుదల చేయలేదని చెప్పారు. సాయంత్రం దీక్షల్ని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ యూసుఫ్ విరమింపచేశారు. అనంతరం ప్రతినిధి బృందం కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి రాణి కుముదినికి ఆమె కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డీ గోపాల్, డీకే స్వామి, మంగ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

- జూన్ 30న భూమి అధికార్ ఆందోళన
- దేశవ్యాప్త ఆందోళనకు పిలుపు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గిరిజనులతోపాటు అడవులు, అటవీ సంపదపై ఆధారపడి జీవిస్తున్న వారి హక్కులను హరించే ప్రతిపాదిత అటవీ పరిరక్షణ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని భూమి అధికార్ ఆందోళన (బిఎఎ) డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లును వీలైనంత త్వరగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ భూమి అధికార్ ఆందోళన్‌లో భాగమైన దాదాపు 50 సంఘాలు జూన్ 30న దేశవ్యాప్త నిరసనను నిర్వహించనున్నాయి. దేశంలోని ఖనిజాలు అధికంగా ఉన్న అటవీ ప్రాంతాలను కార్పొరేట్లకు ఇవ్వడమే ఈ బిల్లు లక్ష్యమని పేర్కొంది. మంగళవారం నాడిక్కడ ఎఐకెఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హన్నన్ మొల్లా, విజూ కృష్ణన్ (ఎఐకెఎస్), విక్రమ్ సింగ్ (ఎఐఎడబ్ల్యుయు), ప్రేమ్ సింగ్ (కిసాన్ మహాసభ), సత్యవాన్ (రైతు కార్మిక సంఘం), రోమా మల్లిక్ తదితరులు మాట్లాడారు. "ప్రతిపాదిత బిల్లు అటవీ నిర్వచనాన్నే మార్చేసింది. అటవీ హక్కుల చట్టం, అటవీ రక్షణ చట్టం, పెసా చట్టం, జాతీయ అటవీ విధానానికి విరుద్ధమైన నిబంధనలను ఈ బిల్లు కలిగి ఉంది. రైల్వే ట్రాక్‌లు, పబ్లిక్ రోడ్‌లకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాలు, అంతర్జాతీయ సరిహద్దుల నుండి 100 కిలో మీటర్ల పరిధిలోని అడవులు, నియంత్రణ రేఖలకు అటవీ రక్షణ నిబంధనల నుండి మినహాయింపు ఉంది. అదేవిధంగా, జాతీయ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక సంస్థలు, నిర్మాణాల కోసం అడవులను సేకరించవచ్చు" అని నేతలు తెలిపారు. "అటవీ హక్కుల చట్టం ప్రకారం అడవులపై అధికారం గ్రామసభలకే ఉంటుంది. గ్రామసభల అనుమతితో మాత్రమే అటవీ భూమిని ఇతర అవసరాలకు వినియోగించుకోవాలి. కానీ కొత్త బిల్లుతో మైనింగ్, ఇతర అవసరాల కోసం కార్పొరేట్లకు అటవీ భూములను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. దీంతో ఆదివాసీలు తదితరులను పూర్తిగా అడవు లకు దూరం చేయనున్నారు" అని నాయకులు విమర్శించారు.

ఉన్నత విద్యకు దూరమవుతున్న ముస్లింలు

- యూపీలో మరింత దారుణం
- కేరళలో పరిస్థితి మెరుగు

న్యూఢిల్లీ : ఒకవైపు దేశంలోని ముస్లిం విద్యార్థుల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ తగ్గుతున్నది. దేశ జనాభాలో ముస్లింలు 14శాతం ఉండగా వారిలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి సంఖ్య కేవలం 4.6శాతం మాత్రమే ఉంది. 2020-21 సంవత్సరపు ఏఐఎస్‌హెచ్ఈ సర్వే ప్రకారం ఉన్నత విద్యా సంస్థల్లో చేరుతున్న ఎస్సీ విద్యార్థుల సంఖ్య 4.2శాతం, ఎస్టీ విద్యార్థుల సంఖ్య 11.9శాతం, ఓబీసీ విద్యార్థుల సంఖ్య 4శాతం పెరిగితే ముస్లిం విద్యార్థుల సంఖ్య 8శాతం తగ్గింది. ముస్లిం విద్యార్థులు ఎక్కువగా డిగ్రీ కోర్సుల్లో చేరడానికి బదులు ఏదో ఒక ఉద్యోగం వెతుక్కొని చేరిపోతున్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే ఉత్తరప్రదేశ్‌లో ముస్లింల జనాభా 20శాతం. అయితే అక్కడ డిగ్రీ, ఆపై కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య అత్యంత దారుణంగా 36శాతం తగ్గిపోయింది. ఈ తగ్గుదల జమ్మూకాశ్మీర్‌లో 26శాతం, మహారాష్ట్రలో 8.5శాతం, తమిళనాడులో 8.1శాతంగా ఉంది. 2020-21లో ఉత్తరప్రదేశ్‌లో కళాశాలల సంఖ్య పెరిగినప్పటికీ వాటిలో చేరిన ముస్లిం విద్యార్థుల సంఖ్య కేవలం 4.5% మాత్రమే. దేశ రాజధానిలో ప్రతి ఐదుగురు ముస్లిం విద్యార్థులలో ఒకరు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఈ రాష్ట్రాలన్నింటికీ భిన్నంగా కేరళలో 43శాతం మంది ముస్లిం విద్యార్థులు డిగ్రీ కాలేజీల్లో చేరారు. ఉన్నత విద్యా సంస్థలలో ముస్లిం అధ్యాపకుల కొరత కూడా అధికంగానే ఉంది. జాతీయ స్థాయిలో జనరల్ కేటగిరీ అధ్యాపకులు 56శాతం, ఓబీసీలు 36శాతం, ఎస్సీలు 9శాతం, ఎస్టీ అధ్యాపకులు 2.5శాతం ఉండగా ముస్లిం అధ్యాపకులు కేవలం 5.6శాతం మాత్రమే ఉన్నారు. దేశంలో ఓబీసీ తరగతులకు చెందిన విద్యార్థుల్లో 36శాతం మంది, ఎస్సీల్లో 14శాతం మంది ఉన్నత విద్యా సంస్థలలో చేరారు. అంటే ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థుల్లో 50శాతం మంది డిగ్రీ కోర్సులలో చేరారన్న మాట. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ముస్లిం విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంటే కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు అక్కడి బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు ఉన్న 4శాతం రిజర్వేషన్లను రద్దు చేయడం గమనార్హం.

జమ్మూలో ఘోర ప్రమాదం

- బ్రిడ్జి పై నుంచి నదిలోపడ్డ బస్సు
- 10 మంది వైష్ణోదేవీ యాత్రికులు మృతి
- 52 మందికి గాయాలు
- బాధితులోల అత్యధికులు బీహార్ వాసులే
- రాష్ట్రపతి, ప్రధాని, ఏచూరి ప్రభృతుల సంతాపం

జమ్ము/న్యూఢిల్లీ : జమ్ములో మంగళవారం నాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వైష్ణోదేవీ ఆలయ సందర్శనకు వెళ్తున్న యాత్రీకుల బస్సు కాత్రా ప్రాంతంలోని ఒక బ్రిడ్జిపై నుంచి నదిలో పడిపోవడం తో పది మంది చనిపోయారు. మరో 57 మంది గాయపడ్డారు. అమృత్‌సర్ నుంచి కాత్రా వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని జమ్ము ఎస్ఎస్‌పి చందన్ కోహ్లి చెప్పారు. జమ్ము జిల్లాలోని కాత్రాకు 15 కిలోమీటర్ల దూరంలో ఝజ్జర్ కొట్లీ దగ్గర బస్సు వంతెనపై నుంచి పడిపోయిందని ఆయన తెలిపారు. క్షతగాత్రులను జమ్ము వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుల్లో అత్యధికులు బీహార్ వాసులే. వైష్ణోదేవీ యాత్రికుల మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నరు మనోజ్ సిన్హా తదితరులు తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు జమ్ముకాశ్మీర్ అడ్మినిస్ట్రేషన్ రూ.5 లక్షల చొప్పున, బీహార్ ప్రభుత్వం రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాయి. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని, మృతుల కుటుం బాలకు జమ్ముకాశ్మీర్ అడ్మినిస్ట్రేసన్ న్యాయమైనరీతిలో పరిహారం అందజేయాలని ఏచూరి డిమాండ్ చేశారు. మానవ తప్పిదం వల్లే ప్రమాదం జరిగివుంటుందని డిజిపి దిల్‌బాగ్ సింగ్ చెప్పారు. రాత్రిబవళ్లూ ఒకరే బస్సు నడపటం, పూట బస్సు నడపడం, అతివేగం ప్రమాదానికి కారణమై వుండవచ్చునని, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని తెలిపారు.

అంతర్జాతీయ క్రీడా పోటీల్లో ఆర్టీసీకి రెండు పతకాలు

- అభినందించిన ఎమ్‌డీ సజ్జనార్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సౌత్ కొరియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఆసియా-పసిఫిక్ మాస్టర్స్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఉద్యోగులు రెండు పతకాలు సాధించారు. ఆర్చరీలో ఈ ఘనత సాధించారు. జీడిమెట్ల డిపో కండక్టర్ ఎమ్ అంజలి ఆర్చరీ 18 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ జోనల్ వర్క్ షాప్ మెకానిక్ కే కిషన్ 30 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరిగిన ఆలిండియా మాస్టర్స్ గేమ్స్‌లో వీరు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, ఇంటర్నేషనల్ ఆసియా-పసిఫిక్ మాస్టర్స్ గేమ్స్‌కు ఎంపికయ్యారు. సౌత్ కొరియాలోని జియోన్‌బుక్ లో ఈ నెల 12 నుంచి 20 వరకు ఈ పోటీలు జరిగాయి. మంగళవారం విజేతలు సంస్థ ఎండీ వీసీ సజ్జనర్‌ను బస్‌భవన్‌లో కలిసి, తాము సాధించిన మెడల్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ యాదగిరి, సీపీఎం కృష్ణకాంత్, ఫిజియో హిమన్షు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లర్ల విషయంలో రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

- తెలంగాణ రెడ్కో చైర్మెన్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రెజ్లర్లు ఇప్పటి వరకు తాము సాధించిన పతకాలను గంగానదిలో నిమజ్జనం చేస్తామని ప్రకటించడంపై తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ (రెడ్కో) చైర్మెన్ వై సతీష్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరుతో విసిగిపోయి తాము బతికి ఉండటమే వృథా అంటూ క్రీడాకారులు విడుదల చేసిన ప్రకటన చాలా బాధాకరమన్నారు. క్రీడాకారులు ఎంత ఆత్మక్షోభకు గురై ఉంటే ఇలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందో దేశ ప్రజలకు అర్థమవుతున్నది కానీ, ప్రధాని నరేంద్రమోడీకి అర్థం కావట్లేదని విమర్శించారు. ఐదు నెలలుగా ఢిల్లీలో ధర్నా చేస్తున్నా పట్టించుకోకపోవడం ప్రధాని మోడీ నియంతృత్వ పోకడకు నిదర్శనమన్నారు. దీనిపై తక్షణం రాష్ట్రపతి జోక్యం చేసుకుని, దేశ ప్రతిష్టను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. రెజ్లర్లపై లైంగికవేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌ను తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ మహిళా కమిషన్ ఈ విషయంపై మౌనంగా ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు.

బిజినెస్

భారత్‌లో అసెంబ్లింగ్ ఫోన్లే..

- పిఎల్ఐ లోపాలే కారణం :ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రాజన్ వెల్లడి



న్యూఢిల్లీ: భారత్‌లో ఉత్పత్తి అవు తోన్న మొబైల్ ఫోన్లు అన్నీ అసెంబ్లింగ్ ద్వారా తయారు చేస్తున్నవేనని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. దేశంలో నిజమైన తయారీ కంటే అసెంబ్లింగ్ ద్వారానే ప్రధానంగా ఉత్పత్తి జరుగుతుందని రాజన్ ఓ పరి శోధన పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు దేశంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించ డానికి మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహ (పిఎల్ఐ) పథకం లోపాలే కారణమని విమర్శిం చారు. "దేశంలో ఫోన్‌ను పూర్తి చేయడా నికి మాత్రమే సబ్సిడీ చెల్లించబడు తుంది. తయారీ ద్వారా ఎంత విలువ జోడించబడుతుందనే దానిపై కాదు. ఫోన్ల ఉత్పత్తికి కావాల్సిన ముడి సరుకు లను పెద్ద మొత్తంలో దిగుమతి చేసు కుంటుంది. దీంతో నికర ఎగుమతుల్లో పెరుగుదల కష్టం." అని రాజన్ పేర్కొ న్నారు. పిఎల్ఐ పథకం అర్హత కలిగిన కంపెనీలకు భారత్‌లో తయారు చేయ బడిన వస్తువుల అమ్మకాలపై తొలి ఏడాది 4 శాతం నుండి 6 శాతం వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఈ ప్రోత్సాహకం ఐదేళ్లపాటు వర్తిస్తుంది.

హైదరాబాద్‌లో బ్లూసాఫైర్ కొత్త కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్

ఫుల్-స్టాక్ సైబర్ సెక్యూరిటీ ప్లాట్‌ఫారమ్ బ్లూసాఫైర్ సైబర్ సిస్టమ్స్ హైదరాబాద్ లోని మాదాపూర్ లోని కొత్త ఆఫీస్ స్పేస్ లోకి మారడం ద్వారా తన పాన్-ఇండియా విస్తరణను ప్రారంభించింది. బ్లూసాఫైర్ తన సిరీస్ ఏ రౌండ్లో భాగంగా 9.2 మిలియన్ల డాలర్లను సేకరించిన కొన్ని నెలల తర్వాత ఇది వస్తుంది. టెక్ సంస్థలలో భారీ తొలగింపుల యొక్క ప్రస్తుత ట్రెండ్కు భిన్నంగా, కంపెనీ తన బృందాన్ని విస్తరించే ప్రయత్నాలను కూడా వేగవంతం చేస్తోంది. బ్లూసాఫైర్ వ్యవస్థాపకుడు కిరణ్ వంగవేటి మాట్లాడుతూ ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం దాని విస్తరణ ప్రయాణంలో బ్లూసాఫైర్కు ఒక మైలురాయి. బ్లూసఫైర్ వృద్ధికి హైదరాబాద్ అనుకూల వాతావరణం లాంచింగ్ ప్యాడ్ అవుతుంది. మా పటిష్టమైన ఉత్పత్తి రోడ్ మ్యాపు అనుగుణంగా మా, అభివృద్ధిని విస్తరించడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు మా గ్లోబల్ సెక్యూరిటీ కార్యకలాపాలను బలోపేతం చేయడం మా ప్రణాళిక అన్నారు.

మొదటి జోనల్ డ్రైవ్‌ను ప్రారంభించిన టయోటా కిర్లోస్కర్ మోటార్

నవతెలంగాణ-హైదరాబాద్

టయోటా కిర్లోస్కర్ మోటార్ దేశవ్యాప్తంగా మోటారు ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న, అసాధారణమైన మూడు రోజుల సాహసయాత్రకు నాంది పలుకుతూ గ్రేట్ 4×4 ఎక్స్-పెడిషన్‌ను ప్రారంభించింది. ఈ థ్రిల్లింగ్ డ్రైవ్ ప్రధాన లక్ష్యం అసమానమైన ఆఫ్-రోడింగ్ అనుభవం ద్వారా అభిమానులను ఆకర్షించడం.ఈసందర్భంగా దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి గ్రేట్ 4×4 ఎక్స్-పెడిషన్ ప్రారంభాన్ని గురించి టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ... టయోటా గ్రేట్ 4×4 ఎక్స్-పెడిషన్ 4×4 అభిమానులతో కనెక్ట్ అయ్యేలా రూపొందించబడిందన్నారు. మరపురాని ఈ ప్రయాణంలో భాగమయ్యే అవకాశాన్ని వారికి అందించడం ద్వారా వారి అనుభవాలను సుసంపన్నం చేస్తుందన్నారు. ఉత్సాహంగా ఈ రైడ్ లో పాల్గొన్న వారందరికీ తాము తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారికి సురక్షితమైన, చిరస్మరణీయమైన, ఉత్తేజకరమైన డ్రైవ్ అనుభవాలు లభించాలని కోరుకుంటున్నామన్నారు.

హైయర్ కినొౌచి ఎసితో 65 శాతం విద్యుత్ ఆదా

న్యూఢిల్లీ : గృహోపకరణాల ఉత్పత్తుల కంపెనీ హైయర్ తాము ఆవిష్కరించిన కినొౌచి 5 స్టార్ హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్‌తో 65 శాతం విద్యుత్ ఆదా అవుతుందని తెలిపింది. ఇందులో 10 సెకన్లలో సూపర్ సోనిక్ కూలింగ్ ఫీచర్ ఉందని తెలిపింది. సెల్ఫ్ క్లీనింగ్ టెక్నాలజీని కలిగి ఉన్న అత్యుత్తమ నాణ్యత కలిగిన మోడల్ పేర్కొంది. కినొౌచి 5 స్టార్ హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్ 'ఏడాది ఉత్తమ వినూత్న ఉత్పత్తి'గా అవార్డు పొందిందని వెల్లడించింది.

మాల సంఘాల జేపీసీ చైర్మెన్‌గా జి.చెన్నయ్య



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాల సంఘాల జేపీసీ చైర్మెన్‌గా జి.చెన్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో బూర్గుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వర్కింగ్ చైర్మెన్లుగా బూర్గుల వెంకటేశ్వర్లుతో పాటు కరణం కిషన్, మట్టుపల్లి సుబ్బారాయుడు, గద్ద శ్రీనివాస్, తదితరులను ఎన్నుకున్నారు. తమను ఎన్నుకున్నందుకు మాల నాయకులకు వారు ధన్యవాదాలు తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహంతో పాటు దళితుల సంక్షేమం కోసం దళిత బంధు వంటి పథకాలు అమలుచేస్తున్నందుకు సమావేశం హర్షం వ్యక్తం చేసింది. మాలల ఆత్మగౌరవ భవన్ కోసం ఐదెకరాల స్థలంతో పాటు రూ.10 కోట్లను కేటాయించాలని డిమాండ్ చేసింది.